Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, సెప్టెంబరు 7, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అలహాబాద్ హైకోర్టు జడ్జీలుగా ఇద్దరు న్యాయవాదుల నియామకం

న్యూఢిల్లీ: అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులుగా ఇద్దరు న్యాయవాదుల నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. న్యాయవాదులు అమితాభ్ కుమార్ రాయ్, రాజీవ్ లోచన్ శుక్లాలను న్యాయమూర్తులుగా నోటిఫై చేస్తూ శనివారం కేంద్ర న్యాయశాఖ ఒక ప్రకటన జారీ చేసింది. సుప్రీంకోర్టు కొలీజియం మార్చి 25న ఇద్దరు న్యాయవాదుల పేర్లను న్యాయమూర్తులుగా సిఫార్సు చేసింది. అలహాబాద్ హైకోర్టులో గరిష్టంగా మొత్తంగా 160 న్యాయమూర్తుల పోస్టులకు రాజ్యాంగం అనుమతిస్తోంది. కానీ ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ భన్సాల్ సహా కేవలం 85 న్యాయమూర్తులే సేవలందిస్తున్నారు. దీంతో న్యాయ వితరణ తీవ్ర జాప్యం అవుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం మొత్తం 26 మంది పేర్లను హైకోర్టు న్యాయమూర్తుల నియామకానికి సిఫార్సు చేసింది. వీరిలో 14 మంది న్యాయాధికారులు కాగా, 12 మంది న్యాయవాదులు ఉన్నారు. అందులో నలుగురు మహిళలు సైతం ఉన్నారు

## మోదీ, నేను భాయీ భాయీ


- భారత్‌ను మేం చైనాకు కోల్పోలేదు
- ఒక్కరోజుకే ప్లేట్ ఫిరాయించిన ట్రంప్
- మోదీ గొప్ప ప్రధాని అంటూ కితాబు
- ఇప్పుడాయన చేస్తున్నదే నచ్చడం లేదు!
- రష్యా, చైనాతో భారత్ నెయ్యంపై ఆక్రోశం
- మారిన వైఖరిని అభినందిస్తున్నా: మోదీ
- భారత్-అమెరికాలది వ్యూహాత్మక బంధం
- అత్యంత హుందాగా స్పందించిన ప్రధాని



మిగతా 2లో

## నా జీవితం తెరిచిన పుస్తకం

- రాష్ట్ర సాధనలో నా నిబద్ధత అందరికీ తెలుసు
- కేసీఆర్‌తో హరీశ్‌రావు కీలక భేటీ
- లండన్ నుంచి రాగానే ఎర్రవల్లి ఫాంహౌసుకు
- భేటీలో పాల్గొన్న కేటీఆర్.. సుదీర్ఘ మంతనాలు
- కవిత వ్యాఖ్యలు, కాళేశ్వరం అంశంపై చర్చ
- వారం రోజులుగా కేసీఆర్‌తోనే కేటీఆర్







## కన్నుల పండువగా

# శోభాయాత్ర

### గంగమ్మ ఒడికి గణనాథుడు .. జన సంద్రంగా మారిన హుస్సేన్‌సాగర్ తీరం


- మధ్యాహ్నానికే 'మహాగణపతి'
- నిమజ్జనం ప్రత్యేక బస్సులు.. అదనపు ఎంఎంటీఎస్‌లు
- బాలాపూర్ పాట అదుర్స్..
- లడ్డూ రూ.35లక్షలు విదేశాల్లోనూ గణేశ్ లడ్డూలకు మహా గిరాకీ
- కెనడాలో రూ.15.1 లక్షలు పలికిన లడ్డూ ఆస్ట్రేలియాలో రూ.2.25 లక్షలకు వేలం

హైదరాబాద్: అశేష భక్తకోటి పూజలు అందుకున్న వినాయకుడు గంగమ్మ ఒడికి చేరాడు. నామస్మరణ, భజనలు, కోలాటాలు, నృత్యాల మధ్య 'వెళ్లిరా.. గణేశా' అంటూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. ఎక్కడికక్కడ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. స్థానిక చెరువులు, వాగుల్లో వినాయక నిమజ్జనాలు నిర్వహించారు. హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్, ఇతర చెరువులతోపాటు 74 కృత్రిమ కొలనుల్లో నిమజ్జనం కొనసాగింది. హుస్సేన్‌సాగర్ తీరం జన సంద్రంగా మారింది. శోభాయాత్ర మార్గాల్లో భక్తుల కోసం తాగునీరు, పులిహోర, పొంగల్, పూరీలు, గుగ్గిళ్లు వంటి ప్రసాదాలు అందజేశారు. ఖైరతాబాద్ మహా గణపతిని శనివారం తెల్లవారుజామున 5.15కు వాహనం పైకి చేర్చారు. 7.41 గంటలకు శోభాయాత్ర ప్రారంభమవగా మధ్యాహ్నం 1.45 గంటలకు నిమజ్జనం పూర్తయింది. ముందుగానే ఆ ప్రాంతంలో పూడిక తీయడంతో 70 అడుగుల భారీ విగ్రహం ఈసారి పూర్తిగా నీట మునిగింది. కాగా, ఈసారి ఖైరతాబాద్ మహాగణపతిని సుమారు 40 లక్షల మంది దర్శించుకున్నట్టు అంచనా వేస్తున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శనివారం


మిగతా 2లో

## మహేశ్ కుమార్ గౌడ్‌ను అభినందించిన రేవంత్

- రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- టీపీసీసీ చీఫ్‌గా ఏడాది పూర్తి చేసుకున్న మహేశ్ కుమార్ గౌడ్
- మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం కావాలన్న వీహెచ్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్‌ను రేవంత్ రెడ్డి అభినందించారు.దతెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న మహేశ్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు అభినందనలు తెలిపారు. మున్ముందు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇందుకోసం తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పోరాడిన కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.



## కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టారు

- కమీషన్లరావు కాబట్టే పేదల ఇళ్లు కట్టలేదు
- బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి ధ్వజం
- కవిత కొరివి దెయ్యం.. ఆ పార్టీలో చాలా దెయ్యాలున్నాయి: మంత్రి జూపల్లి
- వనపర్తి, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పర్యటన.. హాజరైన మరో మంత్రి వాకిటి శ్రీహరి

## కవిత ఓ కొరివి దెయ్యం

- మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు
- కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నారని గతంలో కవితే చెప్పారన్న జూపల్లి
- ఆ దెయ్యాల్లో కవిత కూడా ఒకరని ఎద్దేవా
- బీఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యాన్ని పాతరేశారని విమర్శ



## జిల్లాల పర్యటనకు కేటీఆర్



- 10, 11న కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లో పర్యటన
- 13న గద్వాల నియోజకవర్గంలో ర్యాలీ, బహిరంగ సభ
- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై ఫోకస్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జిల్లాల పర్యటనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీ రామారావు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దిశగా పార్టీ కేడర్‌ను సమాయత్తం చేయడంపైనా దృష్టి పెట్టనున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న ని యోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేలా కార్యక్రమాలను చేప ట్టనున్నారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 10, 11 తేదీల్లో కొత్తగూడెం, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేటీఆర్ పర్యటించనున్నారు. 13న గద్వాల నియోజకవర్గంలో జరిగే ర్యాలీ, బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొంటారు. సుమారు వారం రోజులుగా ఎర్రవల్లి నివాసంలోనే ఉంటున్న కేటీఆర్.. కేసీఆర్‌తో

మిగతా 2లో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
ఆదివారం,
సెప్టెంబరు 7, 2025



# జిల్లాల పర్యటనకు కేటీఆర్

వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తన సోదరి, ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడంతో పార్టీలో నెలకొన్న గంద రగోళానికి తెరపడిందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో జరుగనున్న ఎన్నికలపై కేటీఆర్ దృష్టి కేంద్రీకరించారు. దసరా పండుగ లోపు వీలైనన్ని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు షెడ్యూలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించిన నియోజకవర్గాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు లక్ష్యంగా ఇతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తల చేరికల వ్యూహానికి పదును పెడుతున్నారు. కాగా, ఈ నెల 13న గద్వాల పర్యటనలో మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవ్ బీఆర్ఎస్‌లో చేరనున్నారు.

**ఎర్రవల్లి నివాసానికి నేతల క్యూ..**

సీనియర్ నేత హరీశ్‌రావు లక్ష్యంగా ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు చేసిన నేప థ్యంలో శనివారం మధ్యాహ్నం కేసీఆర్ ఎర్రవల్లి నివాసానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. లండన్ నుంచి తిరిగివచ్చిన హరీశ్‌రావు కూడా వెళ్లారు. ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ తదితరులు కేటీఆర్‌తో భేటీ అయ్యారు. వారంతా కేసీఆర్‌ను కూడా కలిసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు పార్టీ తదుపరి కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. కేసీఆర్‌ను హరీశ్‌రావు మర్యాదపూర్వకంగానే కలిశారని, ఈ భేటీలో ఎమ్మెల్సీ కవిత అంశం ప్రస్తావనకు రాలేదని తెలిసింది.

**జిల్లాల పర్యటనకు కేటీఆర్**

10, 11న కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లో పర్యటన
13న గద్వాల నియోజకవర్గంలో ర్యాలీ, బహిరంగ సభ
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై ఫోకస్

# మోదీ, నేను భాయీ భాయీ

న్యూయార్క్/వాషింగ్టన్: నాలుకకు నరం లేదని, తన చిత్తం క్షణక్షణానికీ మారుతూ ఉంటుందని అమెరికా అధ్యక్షుడు మరోసారి నిరూపించారు. రష్యా, చైనాతో పాటు భారత్‌పైనా ఒంటికాలిపై లేచి ఒక్కరోజైనా గడవకుండానే షరామామూలుగా ప్లేటు ఫిరాయించారు. భారత్‌పైనా, ప్రధాని నరేంద్ర మోదీపైనా ఉన్నట్టుండి ప్రశంసల వర్షం కురిపించారు. "భారత్‌తో అమెరికాకు 'ప్రత్యేక బంధ'ముంది. ముఖ్యంగా మోదీ ఓ అద్భుతమైన ప్రధాని. ఓ గొప్ప వ్యక్తి కూడా. ఆయనతో నాకు గొప్ప స్నేహ బంధముంది. అదెప్పటికీ కొనసాగుతుంది కూడా" అని శుక్రవారం (అమెరికా కాలమానం ప్ర కారం) వైట్‌హౌస్ ఓవల్ ఆఫీసులో మీడియా భేటీ సందర్భంగా మీడియా ప్రశ్నలకు బదులుగా చెప్పుకొచ్చారు. మోదీ కూడా అందుకు అత్యంత హుందాగా స్పందించారు. "అమెరికా అధ్యక్షుని తాలూకు ఈ మారిన వైఖరిని ఎంతగానో అభినందిస్తున్నా. భారత%-%అమెరికా భాగస్వామ్యంపై ఆయన సానుకూల వ్యాఖ్యలు, రెండు దేశాల ప్రత్యేక బంధాన్ని అభినందించిన తీరు ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. ట్రంప్ మీడియా భేటీ తర్వాత కొద్ది గంటలకే ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు పెట్టారు. భారత్, అమెరికాలది అత్యంత సానుకూల, ప్రగతి శీల, సమగ్ర వ్యూహాత్మక అంతర్జాతీయ భాగస్వా మ్యం అంటూ కీలక వ్యాఖ్యలు కూడా చేశారు. జూన్ 17 నాటి ఫోన్ సంభాషణల అనంతరం ట్రంప్, మోదీ పరస్పరం స్పందించడం ఇదే తొలిసారి. ప్రతీకార సుంకాల కారణంగా దిగజారిన ద్వైపాక్షిక బంధాల పునరుద్ధరణకు అమెరికా, భారత్ సంసిద్ధతకు ఇది నిదర్శనమని పరిశీలకులు భావిస్తున్నారు. భారత్, రష్యాలను దుష్ట చైనాకు కోల్పోయామంటూ సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ట్రూత్‌సోషల్'లో ట్రంప్ ఘాటుగా పోస్టు పెట్టడం తెలిసిందే. ఆ మూడింటి దోస్తీ సుదీర్ఘంగా వర్ధిల్లాలంటూ వ్యంగ్యోక్తులు కూడా విసిరారు. 'యుద్ధమా, శాంతా అమెరికాయే తేల్చుకోవా'లన్న చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ హెచ్చరికలకు స్పందనగా ట్రంప్ పెట్టిన ఆ పోస్టు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ఆయన ఒంటెత్తు పోకడల కారణంగా అమెరికాతో భారత సంబంధాలు గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా దిగజారిపోవడం తెలిసిందే. వాటిని పూర్తిస్థాయిలో చక్కదిద్దేందుకు సిద్ధంగా ఉన్నారా అంటూ ట్రంప్‌ను విలేకరులు ప్రశ్నించారు. అందుకాయన రకరకాలుగా స్పందించారు. "ఇరుదేశాల సంబంధాల విషయంలో ఆందోళన పడాల్సిందేమీ లేదు. ఏదో, అప్పుడప్పుడూ అలా జరుగుతూ ఉంటుంది' అంటూ తేలిగ్గా కొట్టిపారేశారు. "మోదీతో నేను చాలా చనువుగా ఉంటా తెలుసా! ఆయన చాలా గొప్ప వ్యక్తి. రెండు నెలల క్రితమే అమెరికాలో పర్యటించారు కదా!" అంటూ ప్రధానిపై మరోసారి పొగడ్తలు కురిపించారు. "ఆ సందర్భంగా మేమిద్దరం కలిసి రోజ్ గార్డెన్‌లో వ్యాహ్యాళికి వెళ్లాం. అక్కడి గడ్డి చెప్పలేనంత తడిగా ఉంది. మీడియా కాన్ఫరెన్స్‌కు అస్సలు సరైన ప్రదేశం కాదది. అలాంటి చోట ప్రెస్‌మీట్ పెట్టడం నాకదే చివరిసారి" అని చెప్పుకున్నారు. అంతలోకే, 'మోదీ ప్రస్తుతం చేస్తున్న పనే నాకస్సలు నచ్చడం లేదు' అంటూ రష్యా, చైనాలతో భారత మైత్రిపై తన ఆగ్రహాన్ని మరోసారి బయటపెట్టుకున్నారు. 'అయినా సరే, భారత్‌తో అమెరికాకు అత్యంత ప్రత్యేక బంధముంది' అంటూ చిరునవ్వులు చిందించారు. "అంతలోకే, రష్యా నుంచి భారత్ అంతంత భారీగా చమురు కొనేస్తుండటం నాకస్సలు నచ్చడం లేదు. ఇది నన్నెంతో నిరాశకు గురి చేస్తోంది" అంటూ మళ్లీ అక్కసు వెళ్లగక్కారు. "ఈ విషయం వాళ్లు తెలుసుకోవాలి. అందుకేగా భారత్‌పై అతి భారీగా 50 శాతం సుంకాలు విధించా!" అని చెప్పుకొచ్చారు.

# కవిత ఓ కొరివి దెయ్యం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమెను ఓ 'కొరివి దెయ్యం' అంటూ అభివర్ణిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చుట్టూ దెయ్యాలు చేరాయని కవితే అన్నారని గుర్తుచేస్తూ, ఆ దెయ్యాల్లో ఆమె కూడా ఒకరని ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరితో పాటు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన జూపల్లి, కవితను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని స్వయంగా కవితే చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. "నేను మంత్రి పదవి ఆశించి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లలేదు. కానీ ఆ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా పాతరవేసింది" అని విమర్శించారు. కవిత ఇప్పుడు కొన్ని విషయాలు దాచిపెడుతూ, మరికొన్ని మూసిపెడుతూ మాట్లాడుతున్నారని, పూర్తి నిజాలు బయటపెట్టడం లేదని ఆయన ఆరోపించారు.

# 10న రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రధాని భేటీ

హైదరాబాద్: ఈ నెల 10, 11 తేదీల్లో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ముఖ్యనేతలతో ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశం కానున్నారు. తెలంగాణలో బీజేపీ 'యాక్షన్ ప్లాన్'ను ఖరారు చేసేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఈ భేటీకి ముందే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు శని, ఆదివారాల్లో నడ్డా ఆధ్వర్యంలో రాష్ట్ర ఎంపీలకు శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ వరుస భేటీలతో బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లకే పరిమితమైనా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సమానంగా 8 సీట్లు గెలుచుకోవడం, అనంతరం 3 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండింటిని గెలుచుకోవడంతో రాష్ట్రంలో పార్టీకి ఆదరణ పెరుగుతోందని బీజేపీ అగ్ర నాయకత్వం భావిస్తోంది. వచ్చే



అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, కార్యవర్గ కూర్పుపై సందిగ్ధత, అసంతృప్తులు, సమన్వయ లేమి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వమే సీబీఐ విచారణ కోరటంతో దీనిని అవకాశంగా మార్చుకోవాలని ఇప్పటికే ముఖ్య నేతలు ఉద్బోధ చేసినట్టు సమాచారం. అంతర్గత, బహిర్గత సమస్యలతో బీఆర్ఎస్ బలహీనపడటంతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు ఇదే మంచి తరుణమని బీజేపీ నేతలు భావిస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాలని భావిస్తున్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని రాష్ట్ర పార్టీకి నాయకత్వం నిర్దేశించినట్టు సమాచారం. ఇప్పటికే బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి మరింత మందిని చేర్చుకునే పనిని వేగవంతం చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఆపరేషన్ ఆకర్‌ష్‌కు మరింత పదును పెడుతున్నట్లు సమాచారం.

# కన్నుల పండువగా శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం వరకు 2.54 లక్షల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని జీహెచ్‌ఎంసీ ప్రకటించింది. కనీసం 1.5 అడుగుల కన్నా పెద్ద విగ్రహాలను లెక్కించామని తెలిపింది. మూడు అడుగులలోపు విగ్రహాలు 92 వేలకుపైగా ఉండగా, అంతకాన్న పెద్దవి 1.62 లక్షలకుపైగా ఉన్నాయని వెల్లడించింది. హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం సందర్భంగా హుస్సేన్‌సాగర్, పరిసర ప్రాంతాలకు వచ్చే భక్తుల కోసం 600 బస్సులు, రైల్వేశాఅదనపు ఎంఎంటీఎస్ సర్వీసులు నడిపాయి. అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రోరైల్ సర్వీసులను కొనసాగించారు. శోభాయాత్రల మార్గంలో ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగించేందుకు సుమారు 15 వేల మంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తించారు. సుమారు 30వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందని డీజీపీ జితేందర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వినాయక నిమజ్జనాన్ని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి ఆయన పరిశీలించారు. గట్టి భద్రతా ఏర్పాట్లు చేశామని, డ్రోన్లతో పర్యవేక్షణ చేపట్టామని తెలిపారు. ఇక మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, డీజీపీ జితేందర్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రత్యేక హెలికాప్టర్‌లో గణేశ శోభాయాత్రలను, నిమజ్జనాన్ని పరిశీలించారు.

**శంభు కుమారా.. లంబో 'ధరా'**

శనివారం నిమజ్జనానికి ముందు చాలా చోట్ల వినాయక మంటపాల్లో లడ్డూ ప్రసాదం వేలం పోటాపోటీగా



సాగింది. ప్రఖ్యాత బాలాపూర్ గణేశుడి లడ్డూ ప్రసాదాన్ని (21 కిలోలు) కర్మాన్‌ఘాట్ బీజేపీ నేత లింగాల దశరథ్‌గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. మరోవైపు గణేశుడి లడ్డూ వేలం సంప్రదాయం విదేశాలకూ చేరింది. కెనడాలోని స్కార్‌బరో తెలుగు అసోసియేషన్ గణేశుడి 10 కేజీల లడ్డూను కొందరు స్నేహితులు కలసి రూ.15.1 లక్షల (18,116 కెనడా డాలర్లు) రూపాయలకు కొంతమంది స్నేహితులు కలసి దక్కించుకున్నారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో తెలుగు సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూను సినీ పంపిణీదారు మోహన్ కమ్మ రూ.2.55 లక్షలు (4,694 ఆస్ట్రేలియన్ డాలర్ల)కు సొంతం చేసుకున్నారు. బ్యాంకాక్‌లో థాయ్‌లాండ్ తెలుగు సంఘం ప్రతినిధుల వినాయకుడి లడ్డూను సంఘం సభ్యుడు రుద్రారం రవి రూ.48 వేలకు (21,000 థాయ్‌భాత్) పొందారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టారు

నందిగామ: 'గత పాలకులకు పేదవాడి ఆ త్మగౌరవం పట్టలేదు. కమీషన్లు రావనే వారికి ఇళ్లు కట్టివ్వలేదు. అదే కమీషన్లు వస్తాయనే దురాశతో రూ.లక్షల కోట్ల తో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. ప్రజాధనాన్ని అడ్డంగా దోచుకున్నారు.'అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అ న్నారు. శనివారం ఆయన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉమ్మడి పాలమూరులోని వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండల కేంద్రంలో, రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డి గూడలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. గద్వాల జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రారంభించి పట్టాలు అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయా సభల్లో పొంగులేటి మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 3,500 చొప్పు న ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. రేవంత్ సర్కార్ పేదోడి ప్రభు త్వమని.. వారి అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగు తున్నట్లు వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రాన్ని అప్పగించినా.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల హయాంలో ఏ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి గుర్తు చేశారు. ప్రతి సోమవారం దశల వారీగా నిర్మించిన మేరకు ఇళ్లకు నిధులు విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో ఫౌండేషన్ కట్టనివి కొన్ని ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని.. ఈ మేరకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. వచ్చే ఏప్రిల్‌లో రెండో దశలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో వారి పేరు చేర్చేలా సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని కవిత చెప్ప డం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఆమెనే కొరి వి దెయ్యంఅని.. ఇంకా బీఆర్ఎస్‌లో చాలా దెయ్యా లు ఉన్నా యని విమర్శించారు. ఆయా కార్యక్రమా ల్లో ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్లు పాల్గొన్నారు. అప్పారెడ్డిగూడలో జరిగిన కార్యక్రమం లో స్థానిక వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో డబుల్ ఇళ్లను ప్రారంభించి పట్టాలు అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయా సభల్లో పొంగులేటి మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు.

# నా జీవితం తెరిచిన పుస్తకం

మర్కుక్,:ఎమ్మెల్సీ కవిత తనపై చేసిన వ్యాఖ్యలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తన 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం తెలంగాణ ప్రజల ముందు ఒక తెరచిన పుస్తకం వంటిదని, రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని పేర్కొన్నారు. కవిత తనపై ఆరోపణలు చేసిన సమయంలో లండన్ పర్యటనలో ఉన్న హరీశ్‌రావు.. శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. కవిత చేసిన ఆరోపణలపైనా స్పందించారు. "గత కొంతకాలంగా మా పార్టీపై, నాపై కొందరు నాయకులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న వ్యాఖ్యలనే వారు (కవిత) కూడా చేశారు. ఆ వ్యాఖ్యలను వారు ఎందుకు చేశారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా" అని హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువులు దొరక్క రైతులు గోస పడుతున్నారని, మరోవైపు వరద ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ దశాబ్ద కాలంలో ఎంతో కష్టపడి నిర్మించిన వ్యవస్థలను ఒక్కొక్కటిగా ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ద్రోహుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుంటామని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని అన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు శనివారం బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో సమావేశమయ్యారు. ఆయనతోపాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. లండన్ పర్యటన ముగించుకొని శనివారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన హరీశ్‌రావు.. వెంటనే ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌసకు వెళ్లారు. అక్కడే ఉన్న కేటీఆర్‌తో కలిసి కేసీఆర్ వద్దకు వెళ్లగా.. వీరితో ఫాంహౌస్ పై అంతస్తులో అధినేత సమావేశమైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా కవిత చేసిన వ్యాఖ్యలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అంతేకాకుండా కాళేశ్వరం అంశంలో వ్యవహరించాల్సిన తీరు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎలా ఇరకాటంలో పెట్టాలన్న దానిపైనా సుదీర్ఘంగా మంతనాలు జరిపినట్లు తెలిసింది. వీరి మధ్య చర్చ జరుగుతున్న సమయంలో ఎవరినీ లోపలికి రానివ్వలేదని, సాయంత్రం వరకు హరీశ్‌రావు ఫాంహౌసలోనే ఉన్నారని సమాచారం. కాగా, హరీశ్‌రావు, కేటీఆర్‌తో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ఫొటోలు దిగి తమ సోషల్



మీడియా ఖాతాల్లో పోస్ట్ చేసుకున్నారు. కవిత సస్పెన్షన్ అనంతరం పార్టీకి వీరిద్దరే కీలకమన్నదే సదరు పోస్టుల సారాంశమని చెబుతున్నారు. ఇదిలా ఉండగా కేటీఆర్ వారం రోజులుగా ఎర్రవల్లి ఫాంహౌసలోనే మకాం వేశారు. ఇక్కడే ఉంటూ పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నారు. శనివారం ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఫాంహౌస్‌కు వచ్చారు.



# ఎంపీ వద్దిరాజు అమెరికా నుంచి స్వదేశానికి తిరిగి పయనం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అమెరికా పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి పయనమయ్యారు.ఎంపీ రవిచంద్ర అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ సమీపాన లీస్ బర్గ్ వద్ద జరిగిన గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన మహాసభ (కన్వెన్షన్)కు ముఖ్య అతిథిగా హాజరైన విషయం తెలిసిందే.

గత నెల 31 వతేదీన అమెరికా పర్యటనకు వెళ్లిన ఆయన శనివారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం)వాషింగ్టన్ డీసీలోని DULLES INTERNATIONAL AIRPORT (IAD) నుంచి తిరిగి పుట్టిన గడ్డకు బయలుదేరారు.విమానాశ్రయంలో ఎంపీ రవిచంద్రకు గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ కన్వీనర్ సంగని రజనీకాంత్ పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.అసోసియేషన్ గ్లోబల్ కన్వెన్షన్ కు ముఖ్య అతిథిగా హాజరవ్వడంతో పాటు, పలువురు ప్రవాస భారతీయ తెలుగు ప్రముఖులతో సమావేశమై వారికి ఎదురవుతున్న సమస్యల గురించి ఎంపీ రవిచంద్ర అడిగి తెలుసుకున్నారు.విద్య, ఇమ్మిగ్రేషన్ , భద్రత, కుటుంబ సంక్షేమం, వైద్యారోగ్య,ఆర్థిక భద్రత, అవసరమైన న్యాయ సహాయం గురించి వారితో ఆయన కూలంకషంగా చర్చించారు.అమెరికాలో తెలుగు వారికి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు. తన పర్యటనలో భాగంగా ఆయన అమెరికాలోని వివిధ పరిపాలన విభాగాలు పని చేస్తున్న తీరుతెన్నులు, అత్యుత్తమ విధానాల గురించి అధ్యయనం చేశారు. వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, న్యూజెర్సీ, పెన్సిల్వేనియా తదితర ప్రాంతాలను సందర్శించి అక్కడ ప్రభుత్వ విధానాల అమలును ఎంపీ రవిచంద్ర నిశితంగా పరిశీలించారు.స్వదేశానికి తిరిగి పయనమైన ఎంపీ వద్దిరాజుకు వాషింగ్టన్ విమానాశ్రయంలో సంగని రజనీకాంత్ తదితర ప్రముఖులు ఘనంగా వీడ్కోలు పలికారు.

## స్వయంభు ఓలేశ్వర లక్ష్మీనరసింహస్వామి స్వామివారికి ప్రత్యేక పూజలు



హైద్రాబాద్, సెప్టెంబర్ 06(వాయిస్ టుడే):అనాజిపురం స్వయంభు ఓలేశ్వర లక్ష్మీనరసింహస్వామి స్వామివారి సన్నిధిలో చిన్న రావులపల్లి గ్రామవాసి మాజీ సర్పంచ్ బెజ్జం శ్రీనివాస్ రేణుక పంచామృత అభిషేకాలు పుష్పార్చన క్షేత్రపాలక ఆంజనేయ స్వామికి దలార్చన చేయడం జరిగినది ఇట్టి స్వామివారికి 15 కేజీల ఇత్తడి గంటానాదం ఆలయ కమిటీ గ్రామ పెద్దలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి తథానంతరం అన్నదాత బెజ్జం శ్రీనివాస్ రేణుక గార్ల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది వారికి వారి కుటుంబానికి స్వామి వారి దివ్య ఆశీస్సులు ఇట్టి కార్యక్రమంలో ఎదునూరి మల్లేశం మాజీ సర్పంచ్ నీలం బిక్షపతి గోగు పోశాలు బొల్లెపల్లి మాణిక్యం గంగాధరి మల్లేశం బొల్లేపల్లి అశోక్ పిట్టల శ్రీశైలం ఏదునూరి నరేష్. కుంచెం పోచయ్య సువర్ణ కొంచెం కృష్ణ స్వప్న కుంచం శ్రీనివాస్ నిరోష ప్రవీణ్ దర్శన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు నగర్ నుంచి నిమజ్జనానికి తరలిన గణనాథుడు



నాచారం, సెప్టెంబర్06(వాయిస్ టుడే):లాలాపేట్ లోని చంద్రబాబు నాయుడు నగర్ లో గత 11 రోజులపాటు వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుని, శనివారం వినాయకుడు విగ్రహాన్ని నిమజ్జనానికి ట్యాంక్ బండుకు తరలించారు. వినాయక ఊరేగింపులో బస్తీ వాసులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోళ్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా ముంబై నుండి తెప్పించిన 17 ఫీట్ల వినాయక విగ్రహం అందరినీ ఆకర్షించింది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం లడ్డు రూ 90 వేలకు వేలం ద్వారా లడ్డు లను పాలడుగు భాస్కర్, శివరాత్రి నవీన్, పవన్ కుమార్ భక్తులు వేలం ద్వారా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కిషన్, ప్రభాకర్, మల్లేష్, ఎల్లేష్, హరి, బాలయ్య, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.



## పలు మండపాలలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి: సెప్టెంబర్ 6(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ లో మారుతీ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు భాశెట్టి నరేందర్, పరమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం లో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ హాజరై విఘ్నేశ్వరుని పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ప్రేమ్ కుమార్ ని శాలువాతో సత్కరించారు, అనంతరం అన్నదానం కార్యక్రమ%శీ% లో పాల్గొన్నారు.ఈ పూజా కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకుడు గున్నాల వినోద్ కుమార్, తూమ్ శైలేష్ కుమార్, పంచశీల శ్రీనివాస్,జిల్లా మనోజ్, కార్యక్రమంలో పాల్గొని గణనాధుడి ఆశీర్వాదాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు వేముల మహేష్, పోలేబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, పండుగ సూర్య,పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 10రోజు నవరాత్రి ఉత్సవాలు

### లడ్డుని కైవసం చేసుకున్న హేమంత్ కుమార్

నాచారం సెప్టెంబర్06(వాయిస్ టుడే):ఆర్య నగర్ సెప్టెంబర్05::ఓం శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్య నగర్ లో గణేష్ టెంపుల్ వద్ద 10వ రోజు గణనాధునికి ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం టెంపుల్ అసోసియేషన్ సభ్యులు లడ్డు వేలం పాట వేశారు ఈ వేలం పాటలో లడ్డూని కైవసం చేసుకున్న చిలుకా హేమంత్ కుమార్ పదివేలకు లడ్డును దక్కించుకున్నారు అనంతరం వినాయక విగ్రహాన్ని నిమర్జనానికి తరలించారు వినాయక విగ్రహం మూరేగింపులో ఆర్య నగర్ యువకులు ముత్యాలు చేస్తూ అందజేశారు ఈ కార్యక్రమంలో టెంపుల్ అసోసియేషన్ సభ్యులు జగదీష్ నరహరి రమేష్ హరికృష్ణ హేమంత్ కుమార్ రఘురాం చందు తదితరులు పాల్గొన్నారు బాబి పాల్గొన్నారు.

## శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమర్జనం

### 90 వేలకు లడ్డును కైవసం చేసుకున్న గడ్డం అరవింద్



కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 6(వాయిస్ టుడే): గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పద్మనగర్ ఫేస్- 2 లో రోడ్ నెంబర్ 18 లో శివసేనయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిది రోజుల గణేష్ నవరాత్రి వేడుకల్లో విశేష పూజలు అందుకున్న శివసేన యూత్ అసోసియేషన్ వినాయకుని లడ్డు వేలం పాటలో గడ్డం అరవింద్ రూ.90 వేలకు పాటలో కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం లడ్డును కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం యూత్ అసోసియేషన్ సభ్యులు గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గణనాధుని యొక్క ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని తెలిపారు. గణేష్ నిమర్జనానికి సహకరించిన యూత్ సభ్యులందరికీ మరియు మహిళలకు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో బ్యాండ్ మేళాల తో ఊరేగింపు కొనసాగించారు ఈ కార్యక్రమంలో బ్రిజేష్ కుమార్ మిశ్రా, వెంకటేష్, మహి పటేల్, విశ్వ, సాత్విక్, సతీష్ ,శ్రీశాంత్, శశి, తరుణ్, నిర్వాన్, శేషు,వరుణ్,శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.



## ఉప్పరపల్లి వీరాంజనేయ భక్త సమాజం వినాయకుడి లడ్డు రూ.7 లక్షల 1 రూపాయలకు విక్రయం

రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పరపల్లి వీరాంజనేయ భక్త సమాజం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ వేలంలో రికార్డు ధర పలికింది. అత్తాపూర్‌కు చెందిన గంగాల అమర్నాథ్ రెడ్డి, బీట్కూరి ప్రదీప్ తమ స్నేహితులతో కలిసి లడ్డూను రూ.7,00,001/- కు కైవసం చేసుకున్నారు. వేలంలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు గణేశుడికి నైవేద్యంగా సమర్పించిన లడ్డూ పొందడానికి పోటీ పడ్డారు. చివరికి గంగాల అమర్నాథ్ రెడ్డి, బీట్కూరి ప్రదీప్ బృందం అత్యధిక ధరకు లడ్డూను సొంతం చేసుకుని విశేష ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా భక్త సమాజం సభ్యులు గణేశుని ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.



## ఉప్పల్ గణేష్ ఉత్సవసమితి వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దగ్గర ఏర్పాటు చేసిన చేసినా మహా గణనాధుని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ముస్తి ప్రభాకర్ ,మంద సుమన్ రెడ్డి ,అన్ రెడ్డి రాజీ రెడ్డి ,పాలకుర్తి ప్రవీణ్ ,లింగాల ఐలేష్ ,వేణు మహంకాళి,సంతోష్ , రామ్ ,సంతోష్ ,బుచ్చిరెడ్డి ,ప్రవీణ్,ప్రశాంత్ రెడ్డి ,శ్రీదర్ ,విక్రమ్ గౌడ్,రాజేష్,లక్ష్మణ్,మేకల రాగవేందర్ రెడ్డి ,దీపు గౌడ్ ,చింటు కాలనీ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బేగంబజార్‌లో బట్కిరి కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్కిరి శివానంద్ అన్న ప్రసాదం

హైదరాబాద్ :సెప్టెంబర్ 06బీ( వాయిస్ టూ డే) : సామూహిక గణేష్ నిమజ్జనం తిలకించేందుకు ట్యాంక్ బండ్ వైపు ప్రజలు పోటెత్తారు. ప్రజలకు దారి పొడవున పలు స్వచ్ఛంద సంస్థలు అన్నప్రసాదాలు, త్రాగునీరు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా బేగంబజార్ లో బట్కిరి కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.గోషామహల్ నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ బట్కిరి శివానంద్ ఆధ్వర్యంలో ఉచితంగా అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బేజిని శ్రీనివాస్, బిజెపి సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్. ఇమిడి రఘునందన్ పాల్గొన్నారు.



## బేగం బజార్ డివిజన్‌లో బొజ్జ గణపతిని దర్శించుకున్న ఆర్ వి మహేందర్ కుమార్

హైదరాబాద్: సెప్టెంబర్6(వాయిస్ టుడే) హైదరాబాద్ నగరంలో గోషామహల్ నియోజకవర్గం బేగం బజార్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్ వి మహేందర్ కుమార్ గణపతి నవరాత్రుల సందర్భంగా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శంకర్ లాల్, నవీన్, వర్మ, వి.జి.హరి, టింకు, హరి, ప్రదీప్,టంపు,శివా కుమార్,రమన్ లాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ వర్కర్ నర్సింహ రావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

కోదాడ/నడిగూడెంబీ సెప్టెంబర్ 6(వాయిస్ టుడే ప్రతిని): ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన నడిగూడెం మండల పరిధిలో ఉన్న రత్నవరం గ్రామానికి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ మొల్గూరి నరసింహ రావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనీ సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు రత్నవరం గ్రామం లో నర్సింహ రావు దశ దిన కార్యక్రమం లో బాగంగా నెమ్మాది చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ దళిత పేద కుటుంబానికి చెందిన నరసింహ రావు చిన్న వయస్సులో విద్యుత్ షాక్ తో మరణించటం వల్ల చంటి పిల్లల తో కుటుంబం వీధిన పడిందని ఆయన అన్నారు. చనిపోయిన నరసింహ రావు కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, భార్య కు ఉద్యోగం ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, జిల్లా సహాయ కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, సోమపంగి రాధాక్రిష్ణ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అద్యక్షుడు షేక్ శుభాని , చిమట నాగరాజు, విజయ్ కుమార్, వెంకన్న బాలాజీ నాయక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గింపుపై బిజెపి నాయకుల సంబరాలు

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 6 (వాయిస్ టుడే): ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపును హర్షిస్తూ శనివారం బిజెపి నాయకులు రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక సూపర్ బజార్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షుడు ఠాగూర్ ధన్ సింగ్ మాట్లాడుతూ భారతదేశంలోని పేదలపై భారం పడకుండా జిఎస్టి శాతాన్ని తగ్గిస్తూ చారిత్మాత్మకత నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు ముళ్ళ పోషం ,బంగారి వేణుగోపాల్, వేముల అశోక్, ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్ రామ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ వైద్య శ్రీనివాస్, పాకాల ప్రభాకర్, దేవేందర్, సాయి, శ్రీలత పాల్గొన్నారు.



## రైతన్నలు ఎదుర్కొంటున్న యూరియా కొరత వెంటనే తీర్చాలి

### మల్లు నాగార్జునరెడ్డి సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో రైతాంగం యూరియా కొరతతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే యూరియా కొరత తీర్చాలని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం హుజూర్ నగర్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులకు వ్యవసాయ సీజన్ కంటే ముందే ఎరువులు అందుబాటులో ఉంచుతామని ప్రకటనలు చేశారు. కానీ ప్రస్తుతం యూరియా కొరత తీవ్రంగా ఉందని,ఇటీవల కాలంలో ఎన్నడూ ఎదురుకాని సమస్య రైతు లెదురుకుంటున్నారన్నారు. ఇంట్లోని భార్యా,భర్తలు, తల్లిదండ్రులు, ముసలి వాళ్లు, పిల్లలు అందరూ తెల్లవారుజామునుండే యూరియా కోసం సొసైటీల వద్ద పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యూరియా కోసం కొట్టు కుంటున్నారని ఈదుస్థితి తెచ్చిన ప్రభుత్వాలు రైతులు ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఇప్పటికైనా వెంటనే యూరియాని అధిక మొత్తంలో బిఫోర్ చేసి రైతాంగానికి అందించాలని సూచించారు.జిల్లాలో వేసంగి సీజన్లో ఐకెపి,సొసైటీల ద్వారా అమ్ముకున్న ధాన్యానికి ప్రభుత్వం ఇస్తానన్న 5 వందల బోనస్ మూడు నెలలు గడుస్తున్నా నేటికీ అందలేదన్నారు.వెంటనే రైతాంగానికి బోనస్ అందించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుర్గి బ్రహ్మం,వట్టేపు సైదులు,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల మురళి, తుమ్మకొమ్మ యోన, శీలం వెంకన్న, చింతకాయల మల్లయ్య,పంగ వెంకటి,ముసిని శంబయ్య ఉన్నారు.

## నూతన డివై సీఎం ఓను మర్యాదపూర్వకంగా కలిసిన ఐ.ఎన్.టి.యు సి నాయకులు



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 6( వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ డివై సీఎంఓ డాక్టర్ మధుకర్ నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం ఐ.ఎన్.టి.యు సి నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివై సీఎం మధుకర్ ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఐ.ఎన్.టి.యు.సి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపల్లి సమ్మయ్య, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దేవీ భూమయ్య మాట్లాడుతూ చికిత్స నిమిత్తం వచ్చినటువంటి కార్మికులకు, కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన డాక్టర్ మధుకర్ కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆధునికమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# యూరియా కొరతను నివారించి తక్షణం రైతులకు సరిపడా యూరియాను అందించాలి

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యూరియా కొరతను నివారించి తక్షణమే రైతులకు సరిపడు యూరియాను అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చే చేశారు. శనివారం భువనగిరి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆఫీసు ముందు రైతులకు సరిపడును అందించాలని ధర్నా నిర్వహించిన అనంతరం చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డికి మెమోరండం ఇచ్చినారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు వానాకాలపు పంటకు ముందే వివిధ రకాల ఎరువులు అవసరాన్ని బట్టి తెప్పించుకొని ఎందుకు నిలువ చేసుకోలేదని ప్రశ్నించారు. భువనగిరి మండలం, పట్టణంలో 28 వేల పైగా ఎకరాల భూమిలో 21 వేల ఎకరాల భూమిలో వరి, మిగతా 8 ఎకరాలలో పత్తి, కంది తోపాటు ఇతర పంటలకు సాగు చేసినారని ఈ సాగు చేసిన పంటలకు 2000 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటికీ 1400 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని మిగతా యూరియా ఎప్పుడొస్తదో రైతుల బాధలు ఎప్పుడు తీరుతాయో అని అన్నారు. కేంద్రప్రభుత్వం నుండి యూరియా రాష్ట్రానికి తీసుకురావడంలో బిజెపి మంత్రులు, ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. షాపుల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించవలసిన యూరియా ప్రైవేటు డీలర్లకు ఎట్లా అందిస్తున్నారని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు.ప్రైవేటు డీలర్లు ఒక్కొక్క యూరియా బస్తా పైన రెండు లేదా మూడు వందల రూపాయలకు పైగా అదనంగా తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని,అధిక డబ్బులు తీసుకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోని,వారి లైసెన్సులు రద్దు చేయాలని, రైతులకు సరిపడు యూరియాను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శివర్గ సభ్యులు వనం రాజు, బందెల ఎల్లయ్య, కొండ అశోక్, కమిటీ సభ్యులు పర్వతి బాలకృష్ణ, వల్దాస్ అంజయ్య, బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు, నాయకులు కొత్త లక్ష్మయ్య, వల్దాసు వెంకటేష్, గాదె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ బజార్లో 27 కేజీల గణనాథుడి లడ్డు కైవసం చేసుకున్న మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు



హుజూర్ నగర్ సెప్టెంబర్06 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని17 వార్డు పాత బస్తి యాదవ బజార్ లో అయ్యప్ప యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా లో ,27, కేజీల శ్రీ సిద్ధి వినాయక స్వామి లడ్డు ప్రసాదాన్ని హుజూర్ నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 17 వార్డు పాత బస్తి యాదవ బజార్ ప్రజలకు ఆ వినాయక స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని.. సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా ఆ గణేశుని కోరుకుంటున్నానని అన్నారు. అదేవిధంగా పాతబస్తీ యాదవ బజార్ అయ్యప్ప యూత్ సభ్యులు జక్కుల నాగేశ్వరరావు ని పూలమాలలు శాలువాతో ఘమంగా సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని ఆయనకు సాంప్రదాయ బద్ధంగా అందించారు ఈ కార్యక్రమంలో పాత బస్తీయాదవ బజార్ అయ్యప్పయూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిని అభినందించిన కొండబత్తిని రాజేశం



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 06, ( వాయిస్ టుడే ప్రతినిధి ): మండలంలోని ట్రస్మ ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సిలోయం పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రజిత అశోక్‌ను భీమదేవరపల్లి ట్రస్మ జనరల్ సెక్రటరీ కొండబత్తిని రాజేశం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 25 ఏళ్లుగా విద్యారంగంలో అశోక్ - రజిత దంపతులు సేవలు అందిస్తూ, పల్లె ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతాభావాలను పెంపొందించేలా వీరి కృషి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు లభించడం స్థానికులకు గర్వకారణమని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరెన్నో బహుమతులు, గుర్తింపులు సాధించాలని ఆకాంక్షించారు.



## ప్రభుత్వం జాబ్ కేలండర్ విడుదల చేయాలి

### డివైఎఫ్ఐ మాజీ అధ్యక్షులు పల్లె వెంకట్ రెడ్డి

హుజూర్ నగర్ సెప్టెంబర్0 6 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రైవేటు పరిశ్రమల్లో తప్పనిసరిగా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ శాశ్వతం చేయాలని, ప్రభుత్వం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ డివిజన్ మాజీ అధ్యక్షులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం డివైఎఫ్ఐ హుజూర్ నగర్ పట్టణ కమిటీ రామాల అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక రైతుల భూములు,వనరులు వినియోగించి ఏర్పడిన పరిశ్రమలు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపయోగపడాలని, బయట వారికి అవకాశం కల్పించడం మూలాన స్థానికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.ఈ నేపథ్యంలో రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రత్యేక క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు విడుదల చేయాలి.అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ కింద పనిచేస్తున్న ఉద్యోగులందరినీ పర్మనెంట్ ఉద్యోగుల గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రేపాకుల మురళి, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు,పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్, పట్టణ కమిటీ సభ్యులు గొబ్బి అబ్రహం, నకినబోయిన శంకర్ పాల్గొన్నారు.

## జోనల్ స్థాయికి క్రీడా పోటీలకు వివేకానంద పాఠశాల విద్యార్థుల ఎంపిక



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-06 వాయిస్ టుడే: సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ మండల స్థాయిలో జరిగిన, ఖో ఖో, కబడ్డి, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రీడాపోటీలో ఉత్తమ ప్రదర్శన కనబర్చి జోనల్ స్థాయిలో జరిగే క్రీడా పోటీలో పాల్గొనే, సుల్తానాబాద్ మండల జట్లకు వివేకానంద పాఠశాల విద్యార్థులు హర్షతేజ మనోజ్ కుమార్ సాహితీ గౌతమ్ లు ఎంపికైనారు.విద్యార్థుల ఎంపిక పట్ల వివేకానంద విద్యా సంస్థల చైర్మెన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్ డైరెక్టర్ భూసారపు రవీందర్ డైరక్టర్ ఉమారాణి పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్ వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ కె ఇక్బాల్ అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

# ముత్తిరెడ్డిగూడెంలో ప్రభుత్వ భూమిని, అనాజిపురంలో ఏటి కాలువను ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి

### - సిపిఎం డిమాండ్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పొలం చేసుకుంటున్నా వారి పైన, అనాజిపురం గ్రామంలోని ఏటి కాలువను ఆక్రమించుకున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో అక్రమాన్నికి గురైన ప్రభుత్వ భూమిని, అనాజిపురం గ్రామంలోని ఏటి కాలువను పరిశీలన చేసిన అనంతరం భువనగిరి మండల తహశీల్దార్ అంజిరెడ్డి గారికి ప్రభుత్వ భూమిని, ఏటి కాలువను పరిరక్షించాలని, అక్రమ దారుల పైన చర్యలు తీసుకోవాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమి గ్రామంలోని రైతులకు, వృత్తిదారులకు పశు వుల, గొర్ల, మేకల మేతకు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలోని మబ్బురాల గుట్ట దగ్గర ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉన్న పట్టా భూమిని ఒకతను కొనుగోలు చేసి ఆ భూమితో పాటు ప్రభుత్వ భూమిని కూడా తవ్వి పొలాలను అచ్చు కడుతున్నాడని, హద్దురాలను కూడా తొలగించారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి ప్రభుత్వ భూమికి హద్దురాళ్ళు నిర్ణయించి, అక్రమ దారులపై చర్య తీసుకుని ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు. అనాజిపురం గ్రామంలో మొద్గుంపల్లి పాతకత్వ నుండి అనాజిపురం భోజకుంట మరియు నందనము చెరువులోకి నీళ్లు రావడానికి ఉన్న ఏటి కాలువను కొంతమంది ఆక్రమించుకొని కాలువని పూడ్చినారని అన్నారు. మరోవైపు నక్ష బాటలో కాలువ తూము నుండి రైతు పంట పొలాలకు నీళ్లు దగ్గర బోరు వేసి రైతులు తమ పొలాలకు పోకుండా ఇబ్బందుల పాలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఆ కాలువను పరిశీలన చేసి ఆక్రమ దారుల నుంచి కాల్వ భూమిని తీసుకొని కాలువను వెడల్పు చేసి కాలువ ద్వారా సాగు నీళ్లను అందించాలని, అక్రమంగా వేసిన బోరును పూడ్చాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, మండల నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, అనాజిపురం శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ముత్తిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ ,రెండు గ్రామాలకు సంబంధించిన సిపిఎం నాయకులు, రైతులు కడారి కృష్ణ , ఎండి జహంగీర్, ఏదునూరి చంద్రయ్య, నీలం బిక్షపతి, గంగదారి వెంకటేష్, కొండ మహేష్, మెరుగు స్వామి, ఎలగల రాజయ్య పాల్గొన్నారు.

# జీఎస్టీ పన్నుల భారం తగ్గింపు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు

**ప్రజలకు భారీ ఊరట కలిగించే నిర్ణయం మోడీ ప్రభుత్వం తీసుకుంది.**

**బిజెపి కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి**



కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 06(వాయిస్ టుడే): నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు చేపట్టారు. మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగింది ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు.. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. దసరా బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని, పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షనీయమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇంటికి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్.. ఇలా అనేక నిత్యవసర వస్తువులన్నింటినీ 18 శాతంనుంచి కేవలం 5 శాతంకి తగ్గించడం శుభపరిణామం అన్నారు. దీంతో రోజువారీ అవసరాలపై ప్రజలకు భారీ ఉపశమనం లభించనుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి నూతన జీఎస్టీ అమల్లోకి రానుందనన్నారు. రాబోయే దసరా దీపావళి పండుగకు మిఠాయిలు, బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ ఇవన్నీ ఇక మరింత చౌకగా లభించనున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే ఇది సాధ్యమని, మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు అందరికీ లాభం జరగనుందని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యరంగానికి భారీ ఊరట లభించనుందని, ఆరోగ్య రంగంలో పేదలకు పెద్ద ఊరట కలిగించేలా జీఎస్టీ లో నిర్ణయాలు తీసుకున్నారని , హెల్త్ సెక్టార్ అవసరమయ్యే మందులు, పాలసీలు చాలా చౌక ధరలకే లభించనున్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా హెల్త్, లైఫ్ ఇన్స్యూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి నిల్ కి తీసుకువచ్చారని, ఇది గొప్ప పరిణామమన్నారు.

రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది మోదీ ప్రభుత్వమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాలు రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా అనేక సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరేలా ఉన్నాయన్నారు. ఇప్పుడు వ్యవసాయ యంత్రాలు, కోత, విత్తనాల పరికరాలు ,ఇవన్నీ 12 శాతం నుంచి 5 శాతంకి తగించిందన్నారు. రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగే పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మోదీ ప్రభుత్వ సంకల్పంతో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. మ్యాప్స్, పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్సిల్స్, ఎరైజర్స్ ఇటువంటివన్నింటిపై జీఎస్టీ మినహాయింపు లభించిందని తెలిపారు. విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేశారన్నారు. మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయన్నారు.

పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లపై ,త్రిచక్ర వాహనాలు, బైకులు, సరుకు వాహనాల జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతం కు తగ్గించారనన్నారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులు పరికరాలుమరింత చౌకగా లభించనున్నాయన్నారు. ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం జీఎస్టీలో పెనుమార్పులు మార్పులు చేసిందన్నారు. ప్రాసెస్ రిఫార్మ్స్, ఎంఎస్ ఎంఈకి పెద్ద వరం లాంటిదని, ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో జరగనుందని, సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు జరిగి చిన్న వ్యాపారాలు, ఎం ఎస్ ఎం ఈ కి భారీగా ప్రయోజనం జరగనుందన్నారు. మోదీ పాలనలో ధరల భారం నుంచి ఉపశమనం ఉపశమనం లభించి అభివృద్ధి పతంలో దూసుకుపోతుందన్నారు

నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం భారీగా తగ్గిందని, వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి బిజెపి మండల శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. అటు తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై ట్యాక్స్‌లు విపరీతంగా వేస్తున్నారన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, ఇంధన ధరలు పెంపు, మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు, బస్సు చార్జీలు పెంపు ఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదనీ, పరిశ్రమలు కుదేలవుతున్నాయనీ, రైతులు, ఉద్యోగులు నిరాశ చెందుతున్నారనీ ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి రమేష్, కడార్ల రతన్ కుమార్, వేముల అనిల్ కుమార్, సోమినేని కర్ణాకర్, నలవాల మహేష్, మెరుగు మల్లేశం, ఇల్లెందుల ఆనంద్ కట్ల శ్రీనివాస్, కట్ల వెంకటేష్, నేరెళ్ల గంగారం మల్లం రాచకొండ అనిల్, దావ సందీప్, ఓరుగంటి శ్రీనివాస్, చాట్లపెల్లి కుమారస్వామి, చొప్ప మహేష్, ధనరాజ్ పాల్గొన్నారు



## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

**కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**అట్టహాసంగా మానేరులో అర్బన్ ఎస్జీఎఫ్ కబడ్డీ పోటీలు ప్రారంభం**

కరీంనగర్, సెప్టెంబర్ 06(వాయిస్ టుడే): ప్రస్తుత కాలంలో విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సుడా చైర్మన్ కోమడిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ అర్బన్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అర్బన్ కబడ్డీ పోటీలను ఆయన లాంచనంగా ప్రారంబించారు. అంతకుముందు ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. నూతన క్రీడా పాలసీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుండడం గర్వకారణమన్నారు. జిల్లాలో మానేరు విద్యాసంస్థలు క్రీడారంగాని చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర పోటీలు జరుగడం ఆనందించదగ్గ విషయమన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ పోటిల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. సుడా పరంగా జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. భవిష్యత్‌లో మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ పోటీల నిర్వాహణకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం సుడా చైర్మన్ క్రీడాకారులు పరిచయం చేసుకొని పోటీలను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన కాసేపు అతిథులతో సరదాగా కబడ్డీ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణు గోపాల్, తెలంగాణ కబడ్డీ సంఘం ఉపాధ్యాక్షులు సీహెచ్ సంపత్ రావు, పెటా టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడేపు శ్రీనివాస్, అర్బన్ ఎస్జీఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్య, సైక్లింగ్, వుషు క్రీడా సంఘాల అధ్యక్షులు బుర్ర మధుసూదన్ రెడ్డి, బార విద్యాసాగర్, పీఈటీఏ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్, దారం గౌతం రెడ్డి, పీడీ, పీఈటీలు సిలివేరి మహేందర్, కూరపాటి లక్ష్మీనారాయణ, ఆనంద్, శ్రీధర్ రెడ్డి, చిరంజీవి, లింగారావు పాల్గొన్నారు.



## ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని సైన్స్ మ్యూజియంగా మార్చాలి

**వారంలోగా పాఠశాల తరగతులను నూతన భవనంలోకి తరలించాలి: కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, సెప్టెంబర్ 06(వాయిస్ టుడే): ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని సైన్స్ మ్యూజియంగా విద్యార్థులకు ఉపయోగపడేలా ఆధునికంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అవసరమైన నిధులు కేటాయిస్తామని పారదర్శకంగా సద్వినియోగం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని పురాతన ఉన్నత పాఠశాల భవనంలో కొనసాగుతున్న సైన్స్ మ్యూజియంను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఈవో చైతన్య జైనీతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురాతన పాఠశాల తరగతులను పక్కనున్న నూతన భవనంలోకి వారం రోజుల్లోగా తరలించాలన్నారు. ప్రస్తుతం అక్కడే కొనసాగుతున్న డీసీబీ (ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగం) కార్యాలయం మరోచోటకు, ఓపెన్ స్కూల్ కేంద్రం సీతారాంపూర్ లోని ఎంపీపీఎస్ పాఠశాల సమీప భవనంలోకి తరలించాలన్నారు. ఈ సందర్భంగా సైన్స్ మ్యూజియం కలియ తిరుగుతూ మినీ ప్లానిటోరియం, డైనోసారోస్, ఇతర సైన్స్ పరికరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పురాతన పాఠశాల భవనాన్ని పూర్తిగా సైన్స్ మ్యూజియానికే కేటాయించాలన్నారు. సైన్స్ మ్యూజియంలో రోబోటిక్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆర్ట్ మరియు క్రాఫ్ట్ కంప్యూటర్ ల్యాబ్ కోసం ప్రత్యేక గదులు, విద్యార్థుల కోసం సెమినార్ హాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించకుండా సకాలంలో మరమ్మత్తులు చేపట్టి పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ అశోక్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్, అధికారులు ఉన్నారు.

## ఆవేశానికి లోనై యువకుడు ఆత్మహత్య.



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 6 బోయినపల్లి మండలం వెంకటరావుపల్లి చెందిన యువకుడు ఆవేశానికి లోనై ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పోతు అరవింద్ హైదరాబాద్ లోని రాపిడ్ సంస్థ లో డెలివరీ బాయ్. పని చేసుకుంటునాడు. వినాయక నిమజ్జనానికి. స్వగ్రామం ,వెంకట్రావుపల్లి వచ్చి ఫ్రెండ్స్ తో వినాయక నిమర్జనం లో డాన్స్ చేసి. ఉదయం 6 గం., సమయంలో ఇంటికి వచ్చి. ఆవేశంతో కత్తెర తో పొడుచుకొనుటకు ప్రయత్నించాడు . తల్లి ఆపి ఇలా చేయవద్దు అని చెప్పి. తల్లి ఇంటి పని చూకోనుచుండగా . అరవింద రూమ్ లోని వెళ్లి తలుపులు వేసుకొన్నాడు అతని తల్లి తలుపులు తీయమని తలుపులను కోట్టి నా తలుపులు తీయకపోవడంతో అతని తల్లి పెద్ద కుమారుడీ కి ఫోన్ చేసీ చెప్పగా, పెద్దకుమారుడు వచ్చి తలుపులు లేపి తీసి చూడగ అరవింద చీరతో ఫ్యాన్‌కి ఊరి వేసుకొని ఉండడంతో వెంటనే కరీంనగర్ తీసుక వెళ్ళి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా వైద్యులు చనిపోయాడని చెప్పారని తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

**ఆయన కళ్ళు సజీవం:** బోయినపల్లి మండలం వెంకటరావుపల్లికి చెందిన పోతు అరవింద్ శనివారం ఆత్మహత్య చేసుకోగా కరీంనగర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందగా తాను మృతి చెందిన ఆయన కళ్ళు సజీవంగా ఉండాలని హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి దవఖానకు మృతుని కళ్ళను కుటుంబ సభ్యులు దానం చేశారు.

## ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకోవాలి

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలిబీ కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, సెప్టెంబర్ 06(వాయిస్ టుడే): నేటి బాలలను రేపటి భావి పౌరులుగా ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. జిల్లా కేంద్రం సమీపంలో కొత్తపల్లి స్వాగత్ ఫంక్షన్ హాలులో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, నైతిక విలువలు బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిలో ఆత్మవిశ్వాసం నింపి చదువుకునేలా చూడాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం గమనించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల టీచర్లు విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు. మమ్మల్ని సంప్రదిస్తే ప్రభుత్వం తరఫున ప్రైవేటు పాఠశాలల టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్ హెచ్వీ ఆర్) లో అన్ని పాఠశాలలు పాల్గొనాలని సూచించారు. డీఇఓ చైతన్య జైనీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులకు ప్రశంస పత్రం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ , జెడ్పిటిసి ఓటర్ లిస్ట్‌ల అభ్యంతరలపై 8 వరకు దరఖాస్తుల స్వీకరణ : ఎంపీడీవో జయశీల



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 6: స్థానిక సంస్థలు 2 వ సాధారణ ఎంపీటీసీ , జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ లో భాగంగా శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి జయశీల మండల పరిధిలో (11) ఎంపీటీసీ నియోజక వర్గాల ఓటర్ల జాబితాలో చేర్పులు మరియు తొలగింపు ల ముసాయిదా ప్రతిని నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఈనెల 8 వరకు అభ్యంతరాలు స్వీకరించబడినట్లు తెలిపారు. మరియు అదే రోజున మండల స్థాయి అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 9 న ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.ప్ర. ప. రాజన్న సిరిసిల్ల అభ్యంతరాలను పరిశీలిస్తారాని తుది జాబితాను ఈ నెల 10 న మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రచురించడం జరుగుతుందనీ ఎంపీడీవో తెలిపారు.



## వాసవి వాగ్దేవి క్లబ్ సేవలో అగ్రగామి

**సేవా కార్యక్రమంలో భాగంగా పాత్రికేయులకు సన్మానం**

కరీంనగర్ సెప్టెంబర్ 06(వాయిస్ టుడే): వాసవి వాగ్దేవి క్లబ్ వారు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ క్లబ్ సభ్యులు సమాజంలో అవసరమైన ప్రతి రంగంలో సేవా దృక్పథంతో ముందుకు వస్తున్నారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పాఠశాల కిట్లు, నోట్‌బుక్స్, యూనిఫార్ములు అందించడం ద్వారా వారి విద్యా ప్రయాణానికి తోడ్పాటు అందిస్తున్నారు. ఆర్థికంగా బలహీన వర్గాల రోగులకు వైద్య సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం ద్వారా ఎన్నో కుటుంబాలకు ప్రాణాధారమవుతున్నారు. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, వికలాంగుల ఆశ్రమాల్లో ఆహారం, బట్టలు పంపిణీ చేసి వారితో పండుగలు జరుపుకోవడం ద్వారా సేవాస్ఫూర్తిని చాటుతున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పంపిణీ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించే ప్రచారం, శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత కోసం స్వయం ఉపాధి శిక్షణలు, కుట్టు యంత్రాల పంపిణీ, వృత్తి నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. సహజ విపత్తులు వచ్చిన సందర్భాల్లో తక్షణ సహాయం అందించడానికి ముందుంటూ, ఆహారపదార్థాలు, దుస్తులు, మందులు పంపిణీ చేస్తున్నారు. సామాజిక బాధ్యతను మించిన సేవ భావనతో, వాసవి వాగ్దేవి క్లబ్ సమాజానికి అండగా నిలుస్తోంది. వాసవి మాత వాగ్దేవి ఆశీస్సులతో ఈ సేవా యజ్ఞం నిరంతరంగా కొనసాగుతుందని క్లబ్ సభ్యులు తెలిపారు. సేవా కార్యక్రమంలో భాగంగా వాసవి వాగ్దేవి క్లబ్ వారు పాత్రికేయులను ప్రత్యేకంగా సన్మానించారు. సమాజానికి అద్దం పట్టే పాత్రికేయుల సేవను గుర్తించి, వారికి శాలువాలు కప్పి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మీడియా సమాజానికి మార్గదర్శక దీపంలా నిలుస్తోంది. జర్నలిస్టులు చేస్తున్న అహర్నిశ కృషి వలనే సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరుతున్నాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనిన వాసవి క్లబ్ పెద్దలు పద్మ అరుణ ఐపీసీ ఆఫీసర్ పాత రాధా కిషన్, రీజన్ చైర్పర్సన్ వాగ్దేవి క్లబ్ అధ్యక్షురాలు రూప శ్రీ ప్రధాన కార్యదర్శి వజ్జల రాజమణి కోశాధికారి గంపహారిణి పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



ఇల్లందకుంట సెప్టెంబర్ 6 (వాయిస్ టుడే): అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట ఆలయ హుండీ లెక్కింపు శనివారం అనగా తేదీ 06.09.2025 రోజున ఉదయం 10 గంటలకు నిర్వహించారు. తేదీ 22.04.2025 నుండి నేటి వరకు హుండీ ఆదాయం 8,59,961 రూపాయలు వచ్చినట్టుగా దేవస్థాన చైర్మన్ మరియు కార్య నిర్వహణ అధికారి వెల్లడించడం జరిగింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ డివిజనల్ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో ఇల్లంతకుంట దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సుధాకర్ మరియు ఆలయ రెనోవేషన్ కమిటీ చైర్మన్ రామారావు మరియు సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది, సదరు హుండీ లెక్కింపులో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది మరియు శ్రీ రామ సాయి మానవ సేవా సమితి సభ్యులు, అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవ సంస్థ ఇల్లంతకుంట సభ్యులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మధుసూదన్ రెడ్డి

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-06 వాయిస్ టుడే: సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో గురు స్టూడెంట్ పేరెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా రాణిస్తున్న కాసర్ల మధుసూదన్ రెడ్డిని, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. అనంతరం ప్రతి నిర్వాహకులు ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. కాసర్ల మధుసూదన్ రెడ్డికి అవార్డు రావడం వల్ల పలువురు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు..




## ఏరియాలోని ఉచిత మెడికల్ క్యాంపు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 6: కొత్తగూడెం ఏరియాలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా తిప్పనపల్లి గ్రామము నందు ఉచిత మెడికల్ క్యాంప్ సింగరేణి మెడికల్ %డ% హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా తిప్పనపల్లి గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు శనివారం న ఉదయం 9.00 గంటలకు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సు ను కల్పించి వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ఈ యొక్క ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ రెహనా వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన 160 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. గతంలో కూడా 26.08.2025 నందు గరీబ్ పేట గ్రామం నందు మెడికల్ %డ% హెల్త్ డిపార్ట్మెంట్ బృందం వారిచే మెడికల్ కాంప్ ను నిర్వహించి 120 మందికి పైగా హాజరుకావడమైనది. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, తిప్పనపల్లి గ్రామ సెక్రెటరీ శివ గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.



## సాగర్ రెండు గేట్ల ద్వారా నీటి విడుదల

**రెండు గేట్ల ద్వారా 16,138 క్యూసెక్కుల నిరు విడుదల**

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 69,738,కొనసాగుతుంది**

నాగార్జున సాగర్ సెప్టెంబర్ 6 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టు వరద నీరు స్వల్పంగా కొనసాగుతున్నడంతో శనివారం సాయంత్రం ప్రాజెక్టు అధికారులు రెండు ప్రధాని రేడియల్ క్రస్ట్ గేట్లను తెరిసి నీటిని దిగకు విడుదల చేస్తున్నారు. జూలై 27 న ప్రాజెక్టు గేట్లను ప్రారంభించారు, ఆగస్టు 7న రెండవసారి విడుదల చేశారు, మూడోసారి సెప్టెంబర్ 6 న ప్రాజెక్టు రెండు గేట్లను తెరవడంతో ప్రాజెక్టుకు జలకల సంభవించుకుంది,ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నీటిమట్టం,590,అడుగులు కాగా ప్రస్తుతం 589.70 అడుగులుగా ఉంది,ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నిటి సామర్థ్యం,312.0450, కాగా,ప్రస్తుతం నీటి సామర్థ్యం, 311.1486,ఉంది,ప్రస్తుతం రెండు క్రస్ట్ గేట్ల ఐదు అడుగుల మేరా గేట్లను ఎత్తి,16,138,క్యూసెక్కుల నిరు విడుదలవుతుంది,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 69,738,క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది, అదేవిధంగా దిగువకు 69,738 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది,కుడి కాలువ ద్వారా,9,500,క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 8,108 క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా,33,292 ,క్యూసెక్కులు,ఎస్ఎల్బీసీ ద్వారా,2,400,క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు,కొనసాగుతుంది.

## స్వయం సహాయక సభ్యులను ఓపెన్ స్కూల్లో చేర్చాలి

**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

కరీంనగర్, సెప్టెంబర్ 06(వాయిస్ టుడే): స్వయం సహాయక సంఘాల్లో పదవ తరగతి ఇంటర్ ఫెయిల్ అయిన సభ్యులందరినీ తెలంగాణ ఓపెన్ స్కూల్లో చేర్పించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. మెప్మా, డిఆర్డిఓ అధికారులు, సిబ్బందితో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, ఉల్లాస్ రిజిస్ట్రేషన్లపై కలెక్టరేట్ లోని అడిషనల్ కలెక్టర్ చాంబర్లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ సొసైటీ లో రిజిస్ట్రేషన్ ల గడువు ముంగియకముందే సభ్యురాళ్లందర్నీ మీ సేవ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించి ఓపెన్ స్కూల్లో చేర్పించాలని ఆదేశించారు.ఆదివారం సాయంత్రంలోగా అర్హత ఉన్న ప్రతి సభ్యురాలు చేత రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు.స్వయం సహాయక సంఘాల్లో ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలన్న ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, మెప్మా పీడీ సరూప రాణి, డిపిఎమ్ లు,సి ఓలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**మంగపేట మండల అధ్యక్షుడు రావుల జానకిరావు**

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6 (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నులు భారీగా తగ్గింపు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రావుల జానకిరావు మండల పార్టీ ఆఫీస్ లో శనివారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా రావుల జానకిరావు మాట్లాడుతూ జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్లో కేంద్ర ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజలకు, రైతులకు ఊరట కలిగించే విధంగా పన్ను సంస్కరణలపై కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం దసరా దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు చేసి ఉపసమనం కలిగించడం శుభసూచకమని హర్షం వ్యక్తం చేశారు. గతంలో జీఎస్టీ పన్ను విధానంలో నాలుగు స్లాబ్లు ఉండేవి, కానీ ఇప్పుడు నాలుగు స్లాబ్ లను కుదించి 2 స్లాబ్స్ గా మార్చి 5% మరియు 18 % పన్ను విధానాన్ని తీసుకువచ్చారు. ఈ నెల 21 నుంచి కొత్త స్లాబ్ విధానాలు అమలులోకి వస్తాయని తెలియజేశారు.

నిత్యావసరాలు హెయిర్ ఆయిల్ షాంపూ టూత్ ఫెస్ట్ టూత్ బ్రష్ తదితర వస్తువులపై 5 శాతం పన్ను తగ్గించారు. ఫుడ్ ఐటమ్స్ వెన్న, నెయ్యి పరోటా బెకరీ ఉత్పత్తులు సలాడ్స్ ఇతర ఫుడ్ ఐటమ్స్ పై 5 శాతం పన్ను తగ్గించారు. ఆరోగ్యానికి సంబంధించి ఆరోగ్య భీమా వ్యక్తిగత భీమా జీవిత భీమా పాలసీలు 0% పన్ను తగ్గించారు. వ్యవసాయ రంగ పరికరాలు ట్రాక్టర్లు బయో పెస్టిసైడ్స్, డ్రిప్ పైపులు స్పింకర్లు, ఎలక్ట్రానిక్ టీవీలు లాప్ టాప్స్ పై 5 % శాతం పన్ను తగ్గించారని తెలిపారు. ఇలా అన్ని వస్తువులు, తినుబండారాలు, వ్యవసాయ పరికరాలు ఎలక్ట్రానిక్ వస్తువులపై ఇకా నుంచి 5 %శాతం, 18 %. శాతం పన్నులు మాత్రమే ఉంటాయని దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్ని వర్గాల ప్రజలకు దసరా దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గింపు భోనంజా అందించారని హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు మేలు చేసి, వారి జీవన ప్రమాణాలో మార్పులు తీసుకువచ్చి , దేశాన్ని అభివృద్ధి పథంలో నడపటమే భారత ప్రధానమంత్రి మోదీ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నినాదం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి, మన దేశ వ్యాపారస్తులకు బాసటగా నిలువాలని, వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల




అధ్యక్షులు యర్రంగారి వీరన్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు మూతి రవి, మండల కార్యదర్శిలు గుండాల రోహిత్ కుమార్, ఇస్లాత్ శివకుమార్, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు బడే జగన్మోహన్, బట్ట బాబురావు, కున్నం వెంకటరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఆర్ కాలనీ గణేష్ లడ్డూ వేలం

**రూ, 4,86,000 లక్షలకు వేలంపాట.**

**లడ్డును కైవసం చేసుకున్న పిల్లి అనూష,శ్రీకాంత్ పటేల్ దంపతులు**





వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 06 బోడుప్పల్ : చెంగిచర్ల ఎం.ఎల్.ఆర్, అక్షయ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు ఘనంగా జరుపుకున్నారు. అందరి సమక్షంలో గణేష్ మండపంలో లడ్డూ వేలంపాట నిర్వహించుకున్నారు. నిష్ట,నియమాలతో పూజలు చేసిన గణేశుడి ప్రసాద లడ్డూ కోసం భక్తులు పోటీ పడ్డారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న ఈ వేలంపాటకు భక్తులు,స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆసక్తికరంగా సాగిన పోటీలో చివరికి పిల్లి అనూష, శ్రీకాంత్ పటేల్ దంపతులు రూ.4,86,000/-కి గణేశుడి లడ్డూను కైవసం చేసుకున్నారు. విజయం సాధించిన అనంతరం మంగళ వాయిద్యాల నడుమ, కుటుంబ సభ్యులతో కలిసి లడ్డూను ఇంటికి తీసుకువెళ్లిన దంపతులను స్థానికులు, భక్తులు అభినందించారు. అలాగే పట్టు వస్త్రము కేతిరెడ్డి స్వర్ణలత,శశిధర్ రెడ్డి దంపతులు రూ,38000 కైవసం చేసుకోగా గణనాథుని ఉండి బొమ్మల రజిత, శ్రీనివాస్ రెడ్డి దంపతులు రూ, 52 వేలకు ఉండిని వేళం పాటలో దక్కించుకున్నారు. గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వీరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కొత్త రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త విక్రమ్ గౌడ్, బోడుప్పల్ బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు, ఏర్పుల మహేష్, మరియు కళ్యాణ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి,కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, గణనాథుని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులను ఘనంగా సత్కరించారు.

## జీఎస్టీపై మోడీ ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయం

**నిత్యావసర వస్తువులకు 5 శాతం సాధారణ వస్తువులకు 18 శాతం ,విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతంతో జిఎస్టిలో మార్పులు.**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**




కరీంనగర్, సెప్టెంబర్ 06(వాయిస్ టుడే): భారత ప్రభుత్వం సెప్టెంబర్ 2025లో ప్రకటించనున్న గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జిఎస్టి) రేట్ల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి,వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడుఅంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతంతో జిఎస్టి వర్తించేలా మార్పులు చేపట్టి , ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు.ఈ నిర్ణయం వల్ల భారతీయ ప్రజలందరికీ, వినియోగదారులకు, వ్యాపారాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చనుందన్నారు.

ప్రధానంగా గతంలో అత్యధికంగా ఉన్న 28 శాతం శ్లాబును పూర్తిగా తొలగించారని,పాన్ మసాలా,గుట్కా,సిగరెట్లు,బీడీలు, లగ్జరీ వస్తువులు,జూదం వంటి కొన్ని వస్తువులకు మాత్రమే 40 శాతం జిఎస్టి వర్తించనుందని తెలిపారు. గృహోపకరణాలు వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం,18 శాతం నుండి కేవలం 5 శాతంకి తగ్గిందన్నారు.టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్ల వంటి ఉపకరణాలపై గతంలో ఉన్న 28 శాతం జీఎస్టీ ఇప్పుడు 18 శాతంకి తగ్గిందని, దీంతో ఈ వస్తువులు గణనీయంగా చౌకగా లభించనున్నాయన్నారు.హెల్త్ సెక్టార్ లో ప్రజలకు ఊరట నిచ్చే విధంగా మార్పులు జరిగాయని,మెడిసిన్స్ ఇకపై చౌకగా లభించనున్నాయన్నారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ రేట్ల తగ్గింపుల వల్ల కేంద్ర ప్రభుత్వం ఏటా వేల కోట్ల ఆదాయం కోల్పోతున్న ప్రజల మేలు ,సంక్షేమం కోసం మాత్రమే మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి జిఎస్టిలో పెనుమార్పులు చేపట్టిందన్నారు.ముఖ్యంగా నిత్యావసర వస్తువులపై పన్నులు తగ్గించడం వల్ల వినియోగదారుల చేతిలో డబ్బు మిగిలి, డిమాండ్ పెరుగుతుందని , దేశీయ మార్కెట్లు మరింత ఆకర్షణీయంగా మారి,దేశీయ వస్తువులకు డిమాండ్ పెరిగి, ఉత్పత్తిదారులకు,వ్యాపారులకు తగిన మద్దతు లభిస్తుందన్నారు. అలాగేప్రపంచ వ్యాపారాలకు భారత మార్కెట్ ఒక ఆకర్షణగా నిలవబోతుందన్నారు.ప్రధానంగా మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ సుంకాల ప్రభావాన్ని తట్టుకోవడానికి, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తు, వినియోగదారుల పన్ను భారాన్ని తగ్గించడానికి చర్యలు చేపట్టిందన్నారు.రాబోయే కొన్ని నెలల్లో ఈ సాహసోపేతమైన సంస్కరణలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో ప్రపంచ దేశాలకు అర్థమవుతుందన్నారు.జీఎస్టీపై సంచలన నిర్ణయం తీసుకొని, ప్రజలకు వినియోదారులకు పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోదీ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్,కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాలు

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 06 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్నారు. నవరాత్రి వేడుకలో భాగంగా మండపం వద్ద సంవృద్ధి స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సుష్మ బృందం చే ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. శివాష్టకం, హిమగిరితనయ, జెమ్ జెమ్ తనన, గజాననయుతం గణేశ్వరమ్ అంశాలను కార్తీక. హరిప్రియ, శివ వర్ధిని, శాన్వి, అభిజ్ఞ, అమూల్య, వరాలిక, అన్విక, జశ్విత, కుందన, వేదాన్షి, తదితరులు నృత్య ప్రదర్శనలు చేసి మెప్పించారు. సుష్మ వారి బృందాన్ని వివేకానంద నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే శంకర్ రెడ్డి. అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం భాస్కర్. డి వెంకట్ నారాయణ. పి నరసింహారావు. ఎం రమేష్ గౌడ్. డి రాజు యాదవ్.బి ఫుల్ సింగ్ నాయక్. జి కిషోర్. సి హెచ్ కిరణ్ కుమార్. కే గౌతమి కాలనీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీలు ఐక్యతను చాటుకోవాలి



## చలోవరంగల్ ర్యాలీని విజయవంతం చేయాలి

తొర్రూరు, సెప్టెంబర్ 6 వాయిస్ టుడే : లంబాడీల ఐక్యతను చాటుకునేందుకు లంబాడీల రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను కాపాడుకునేందుకు భవిష్యత్తు కార్యచరణలను రూపొందించుకోవాలని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్- జేఏసి) ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్ ధరావత్ కిషన్ నాయక్,ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు జాటోత్ బాలు నాయక్ లు కోరారు.శనివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ లంబాడీలను గిరిజన తెగ నుండి తీసివేయాలని కొంతమంది కోయ,గోండు నాయకులు కుట్ర చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ సోయం బాబురావు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావులు లంబాడీలను వెస్ట్ జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఓటు వేసి 45 అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారకులైన లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని కొంతమంది స్వార్థపరులు కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారిపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నెల 9న హన్మకొండ ఏకశిలా పార్కు సమీపంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,అమరుడు టాను నాయక్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు 10వేల మంది లంబాడి బిడ్డలతో లంబాడీల శాంతి ర్యాలీ నిర్వహించి ఆత్మగౌరాన్ని చాటుకోవాలని వారు పిలుపునిచ్చారుఅనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ గా ధరావత్ జై సింగ్ నాయక్,కో- కన్వీనర్లుగా మాలోత్ కాలు నాయక్, జాటోత్ స్వామి నాయక్, మాలోత్ సురేష్ నాయక్, నియోజకవర్గ మీడియా కన్వీనర్ గా లకావత్ యాదగిరి నాయక్, ఎల్-జేఏసీ మండల కన్వీనర్ గా జాటోత్ రమేష్ నాయక్, కో కన్వీనర్లుగా జాటోత్ టీకు నాయక్, ధరావత్ బాలు నాయక్, పట్టణ కన్వీనర్ గా గుగులోత్ రమేష్ నాయక్, ముఖ్య సలహాదారులుగా ధరావత్ బీమా నాయక్, జాటోత్ బాలు నాయక్,డి.శంకర్ నాయక్, జి.శంకర్ నాయక్,తారా సింగ్ నాయక్,న్యాయశాఖ సలహాదారులుగా ధరావత్ నాగేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ఇక్కుర్తిలో ఘనంగా గణపతి పూజ కార్యక్రమం..!

### పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 06 మేడిపల్లి : వినాయక చవితిని పురస్కరించుకొని ఇక్కుర్తి గ్రామం లొ గణపతి పూజ కార్యక్రమం లొ దొంతిరి సంజీవ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, పాల్గొని గణపయ్య ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం దొంతిరి కవిత హరిశంకర్ రెడ్డి, ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమము ను ప్రారంభించి, భక్తులకు అన్న వితరణ చేశారు.ఈ కార్యక్రమం లొ మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామం వాసులు, పెద్దలు, మహిళలు తదితరులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదలు స్వీకరించారు.



## బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమి పూజ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి : బోయినపల్లి మండలం కొదురుపాక ఆర్ అండ్ కాలనీలో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి నాయకులు యువకులు మహిళలు , గ్రామ ప్రజలు భూమి పూజ నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రతిపాదనల మేరకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బతుకమ్మ తెప్ప నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేశారు. గతంలోనే ఆర్ అండ్ ఆర్ కాలనీలో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి నూతనంగా నిర్మిస్తున్న ఆలయ సమీపంలో 24 గుంటల స్థలాన్ని కేటాయించారు. రాబోయే బతుకమ్మ పండుగ నాటికి మహిళలకు బతుకమ్మ తెప్ప అందుబాటులోకి తీసుక రానున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బండి శ్రీనివాస్, ఓజ్జల మహేందర్ ,నాగుల నాగరాజు ,తాడిగోప్పుల మురళి ,జోగినిపల్లి సత్యనారాయణ ,బాలాగోని శ్రీనివాస్, నాగుల వంశీ గౌడ్ ,కొండల్ రావు ,శ్రీనివాస్ ,మహేందర్, తిరుపతి, శ్రీకాంత్, ప్రశాంత్ ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

ఖమ్మం విద్యావిభాగం: తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన గురు పూజోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత ఎంత అందుబాటులోకి వచ్చినా విద్యార్థుల జీవితాలను మార్చే సామర్థ్యం ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. కొవిడ్ సమయంలో పాఠశాలలను మూసేసి కంప్యూటర్ ద్వారా బోధించటంతో విద్యాప్రమాణాలు సగానికి పైగా పడిపోయాయని, అప్పుడు ఉపాధ్యాయుల విలువ తెలిసిందని చెప్పారు. పిల్లల్లో పడిపోయిన ప్రమాణాలు పెంచేందుకు ప్రస్తుతం అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్నామన్నారు. డిజిటల్ క్లాస్‌రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, ఉపాధ్యాయులే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ముఖగుర్తింపు హాజరులో రాష్ట్రంలో ఖమ్మం జిల్లా మొదటి స్థానంలో ఉందని చెప్పారు. చిన్నతనంలో తమ ఇంగ్లిషు టీచర్ చొరవ కారణంగానే తాను కలెక్టర్ స్థాయికి ఎదిగినట్లు అనుదీప్ చెప్పారు. ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు లేకుండా ఇబ్బంది పడ్డారన్నారు. అయినా పరీక్ష ఫలితాల మెరుగుకు విశేష కృషి చేశారని కొనియాడారు. 200 మందికి పైగా ఉపాధ్యాయులకు అవార్డులు అందించటం సంతోషంగా ఉందన్నారు. అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, జడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీసీఈబీ కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, ఎంఈఓలు పాల్గొన్నారు.



## శాంతియుతంగా ఒక్కరోజు రేషన్ షాప్ బంద్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి : బోయిన్పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల ఒకరోజు శాంతియుతంగా రేషన్ షాప్ బంద్ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎర్ర నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ రెండు కలిపి ఐదు నెలల కమిషన్ ఒకేసారి డీలర్ల ఖాతాలో జామచేయాలి అని ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియూ కేంద్ర ప్రభుత్వాన్ని 17200 రేషన్ షాప్ వాళ్ళు రెండు ప్రభుత్వాలను వేడుకొంటున్నాము. దయ చేసి పాత పద్దతి లోనే మా రేషన్ డీలర్లకు ఒకే సారి కమిషన్ ఇవ్వాలని ప్రభుత్వాని కోరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 5000 రూపాయలు గౌరవ వేతనము క్వింటాల్కు 300 రూపాయలు కమిషన్ ఇవ్వాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇరవై రెండు నెలలు గడిచిన కూడా ఇంతవరకు రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు అందుకే ఒకరోజు సమ్మె చేసి నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రేషన్ డీలర్ల సమస్యలను డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండలం రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కోప్పుల రాజు, కార్యవర్గ సభ్యులు కట్ట మధు, డీలర్లు సుభాష్, పొత్తూరి సురేష్ బాబు పాల్గొన్నారు



## గుత్తేదారు బలవన్మరణం

### ఆర్థిక లావాదేవీలే కారణం

కారేపల్లి: ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో నెలకొన్న వివాదంతో మనస్తాపానికి గురై ఓ గుత్తేదారు బలవన్మరణానికి పాల్పడిన ఘటన కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై గోపి తెలిపిన వివరాల ప్రకారం.. మొట్లగూడేనికి చెందిన గడిపర్తి శ్రీనివాస్ (53), భద్రాద్రి జిల్లా ఇల్లెందు పురపాలిక మాజీ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు (డీవీ) కలిసి కొన్నేళ్లుగా కాంట్రాక్ట్, రియల్ ఎస్టేట్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో శ్రీనివాస్‌కు డీవీ రూ.1.50 కోట్లు ఇవ్వాలి. అప్పటి నుంచి వారిద్దరి మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ విషయంపై ఈ నెల 5న ఖమ్మంలో పలువురి సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. ఆ సమయంలో శ్రీనివాస్‌ను దమ్మాలపాటి ప్రసాద్ అనే వ్యక్తి కించపరిచేలా మాట్లాడారు. మనోవేదనకు గురైన శ్రీనివాస్ శుక్రవారం రాత్రి కారులో పొలానికి వెళ్లి వాహనంలోనే ఉండి పురుగుమందు తాగారు. చుట్టుపక్కన రైతులు శనివారం ఉదయం చూశారు. అప్పటికే శ్రీనివాస్ మృతిచెందారు. ఈ విషయంపై అతడి భార్య రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు

### – పి సి సి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాజనాల శ్రీహరి



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 06 : తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యత లు చేపట్టి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ రాజనాల శ్రీహరి అయన కు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లడానికి కీలక పాత్ర పోషించిన మహేష్ కుమార్ గౌడ్ అని చెప్పవచ్చానీ, ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను గ్రామస్థాయి నుంచి మండలాలలో డివిజన్లో జిల్లాలలో తీసుకెళ్లడంలో విజయవంతమయ్యారన్నారు.

రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులతో జాతీయ నాయకులు కార్గే సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో రాబోయే రోజుల్లో తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలని కాంగ్రెస్ నాయకుల పక్షాన బడుగు బలిగిన వర్గాలకు ఒక అవకాశం ఇచ్చి బీసీ నినాదం లో బీసీకి ముఖ్యమంత్రి ఇవ్వాలని రాజనాల శ్రీహరి కోరినారు...

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




తొర్రూరు, సెప్టెంబర్ 6 వాయిస్ టుడే : తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య పుట్టినరోజు సందర్భంగా శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 25 సేవా కార్యక్రమాలను చేపట్టారు. రెండు లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్ కి ప్రహరీ గోడ నిర్మించడానికి భూమి పూజ, హాస్పిటల్ చుట్టూ మొరం పోయించి, ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహార వితరణ, చైల్డ్ హెడ్ క్యాన్సర్,నేత్రదానంపై డాక్టర్లతో అవగాహన, డయాబెటిక్ కార్యక్రమం, పండ్లు అమ్ముకునే మహిళకు నీడ కోసం గొడుగు, తొర్రూరు కస్తూరిబా పాఠశాలలో సౌండ్ సిస్టం, నితిన్ ఫౌండేషన్ లో బియ్యం, నిత్యవసర సరుకులు, చర్లపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు అఖిల్ కు త్రివిల్ సైకిల్, పేద వ్యక్తి కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు టర్పాలిన్, సోమారం లో ఉన్న గోశాలలో గోవులకు దానా తౌడు, పచ్చి గడ్డి పండ్లు, ఎల్ వై ఆర్ రోడ్ లో అన్నప్రసాద వితరణ,వడ్డే కొత్తపల్లి,పోచారం పాఠశాలలో స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, పెన్నులు, బొమ్మకల్ ఎంపీపీఎస్ పాఠశాలలో కల్చరల్ ప్రోగ్రామ్స్ కి డ్రమ్స్, ఆర్సి తండా పాఠశాలలో టై, బెల్టు, బ్యాడ్జీలు, పెన్నులు, నోట్స్, కిష్టు తండాలో విద్యార్థులకు వైట్ యూనిఫామ్, షూలు, అమ్మాపురం జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలో కుర్చీలను పంపిణీ చేశారు. గురుపూజోత్సవం సందర్భంగా అమ్మాపురం పాఠశాలలో ఉపాధ్యాయులకు, తను చదువుకున్న చిన్ననాటి స్కూల్ టీచర్స్ ను పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పిడిజి లు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తమ్మెర లక్ష్మీనరసింహారావు, జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మటి వెంకటరెడ్డి, కోలాబరేట్ గాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్, రీజియన్ చైర్మన్ దామెర సరేష్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్, లయన్స్ క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు వేణుగోపాల్ క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, క్లబ్ పాస్ట్ పి.రమేష్, టి. రమేష్, క్లబ్ జాయింట్ ఇస్ ట్రెజరర్ రమణారెడ్డి, క్లబ్ సభ్యులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు

### రాష్ట్ర ప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్

తొర్రూరు, సెప్టెంబర్ 6 వాయిస్ టుడే : వైద్యసేవల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని మాటేడు గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని డాక్టర్ రవీంద్రా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణకు చర్యలు, ప్రసవాలు, దీర్ఘకాలిక వ్యాధులకు అందిస్తున్న మందులు, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తల పై ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్ తో కలిసి డాక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ..ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నార్మల్ డెలివరీల బాధ్యత ఆశా వర్కర్లదేనని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గర్భిణుల వద్దకు వెళ్లి బలవర్ధకమైన ఆహారం తీసుకునేలా, సహజ కాన్పుకు ఫిజికల్ యాక్టివిటీస్‌పై అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులు, గర్భిణీలకు టీకాలు అందించడం, అవసరమైన పరీక్షలు, ఎన్సీడీ కార్యక్రమాలు, టిబి, లెప్రసీ, పోలియోలపై స్థానికులకు అవగాహన కల్పించడం వంటివి విధిగా చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సుధీర్ రెడ్డి, వైద్యాధికారి నందనాదేవి, ఎం ఎల్ హెచ్ పి సాయికుమార్, డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, సిహెచ్ఓ విద్యాసాగర్, సూపర్వైజర్లు జిలుకర రమేష్, కమల, ఏఎన్ఎం చంద్రకళ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మండల విద్యాధికారిని

జమ్మికుంట సెప్టెంబర్ 6 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని జమ్మికుంట మండల్ లెవల్లో ఎంఈఓ మంథని హేమలత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట మండల ఎమ్మార్వో ఎన్ వెంకట్ రెడ్డి, మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్ వేణుగోపాల్, బాదం సురేష్, కే శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించడం జరిగింది. జమ్మికుంట మండల స్థాయిలో పదిమంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. జి సుధాకర్, అంజనీ ప్రసాద్, బి స్వప్న, డి రవీందర్, పి ప్రవీణ, బి.సారంగం, జీ రజిత, రమేష్ ఆచార్య, మాధవి మరియు జి శ్రీనివాసులు లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమ్మికుంట మండల ఎమ్మార్వో గురువుల గురించి చాలా గొప్పగా వివరించడం జరిగింది, అదేవిధంగా మండల ఎంఈఓ మా మండలంలో పనిచేసే ఉపాధ్యాయులు క్రమశిక్షణతో చాలా చక్కగా విధులు నిర్వహిస్తున్నారని తెలియజేసి అందరికీ సత్కరించడం జరిగింది.



## వేలంపాటలో గణపతి లడ్డూను దక్కించుకున్న బొల్లవేని రాజు

**శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్**

హుజురాబాద్ సెప్టెంబర్ 6 (వాయిస్ టుడే): హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామం బీసీ కాలనీలో సోషల్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత పది రోజులగా గణనాధుని పూజలు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి, శనివారం రోజు నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో బొల్లవేణి రాజు తండ్రి సమ్మయ్య 36వేల 116 రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ సభ్యులు గణనాధుని ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసినారు అదేవిధంగా గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యములతో ఐక్యమత్యంతో కలిసి మెలిసి సంతోషంగా జీవించే విధంగా చూడాలని ఆ గణనాధుని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, చందుపట్ల రాజమౌళి, మాజీ ఉపసర్పంచ్ చందుపట్ల రాజేందర్, బొల్లవేని పోచయ్య, కంకణాల పరశు రాములు, గాజుల హరీష్, గోలి రంగారెడ్డి, చాతిరి శరత్, బొల్లావేని అజయ్, చింత సారయ్య, మంతెన సురేందర్, మామిడి రమేష్, కంకణాల శ్రీకాంత్, బొల్లేవేని వెంకటేష్, లోకిని శ్రీనివాస్, గోగుల కిరణ్, కొంపెల్లి వాసుదేవరెడ్డి, కంకణాల సదానందం మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## నాటి పూర్వ విద్యార్థులే నేటి పంతుళ్ళు

**- చదివిన బడిలో ఉపాధ్యాయ కొలువుల నిర్వహణ**

జమ్మికుంట సెప్టెంబర్ 6 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంట (బాలురు)లో ఆనాటి పూర్వ విద్యార్థులే ఇప్పుడు ఉపాధ్యాయ కొలువులు నిర్వహిస్తున్నారు.

చదివిన బడిలో ఉపాధ్యాయ కొలువులు నిర్వహించడం ఆనందదాయకం అని ఉపాధ్యాయులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉపాధ్యాయులు రాం. రాజయ్య, బొడిగల సమ్మయ్య, కట్కూరి వెంకట్ రెడ్డి, కొలుగురి సంపత్, మ్యాకమళ్ళ శ్రీనివాస్, వట్టేపల్లి ప్రకాష్, సంతోష్ లు ఇదే జమ్మికుంట ఉన్నత పాఠశాల లో పాఠశాలలో చదువుకున్నారు. ఆనాటి పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పదోన్నతి పై పాఠశాల కు రావడం విశేషంగా ఉంది. ప్రస్తుతం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాదం సురేష్ బాబుతో ఈ ఏడుగురు ఉపాధ్యాయులు విధులను నిర్వహించడం గమనార్హం. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల లో ఈ ఏడుగురు ఉపాధ్యాయ విధులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కు పునాదిగా సేవలు అందించేందుకు సమాయత్తం అయినట్లు ఈసందర్భంగా తెలిపారు.

ఈ అష్టదిగ్గజ ఉపాధ్యాయ మేధావులు ఎల్లవేళలా ఆ పాఠశాల పురోగతికి, విద్యార్థుల ఉన్నత శిఖరాలకు అందుబాటులో ఉండనున్నట్లు వెళ్ళడించారు.

## వీణవంక మండలంలో చైన్ స్నాచింగ్ కలకలం - దొంగతనాల మిస్టరీని ఛేదించిన పోలీసులు

వీణవంక సెప్టెంబర్ 6 (వాయిస్ టుడే): వీణవంక మండలంలో వృద్ధుల నుండి బంగారు గొలుసులు అపహరించిన వరుస దొంగతనాల కేసును పోలీసులు చేదించారు. హుజురాబాద్ ఏసిపి మాధవి తెలిపిన వివరాల ప్రకారం జలసాలు, పేకాటకు బానిసైన యువకుడు మండలంలో వృద్ధుల నుండి బంగారు గొలుసులు అపహారించిన కేసును వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి మరియు జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు దగ్గర నుంచి 9 లక్షల విలువైన బంగారు ఆభరణలు స్వాధీనం చేసుకున్నట్టు తెలియజేశారు. వీణవంక మండలం చల్లూరు గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో కోర్కల్ గ్రామానికి చెందిన కొలీపాక రవి అనుమానస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా రాత్రి వేళల్లో ఒంటరిగా ఉన్న వృద్ధులను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేసినట్టు అంగీకరించినట్టు పోలీసులు పేర్కొనడం జరిగింది. ఇట్టి విషయంపై కొలిపాక రవి మీద కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఏసిపి మాధవి తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వెల్లడి**

**మూడు గ్రామాల్లో పనుల జాతరలో అభివృద్ధి పనులను సమీక్షించిన కాంగ్రెస్ నాయకులు..**



చిగురుమామిడి 6 సెప్టెంబర్ (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమణిక్యం, రామంచ, చిన్నముల్కనూర్ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కుతుబుద్దీన్, వంటకాల సంపత్ రెడ్డిలతో కలిసి గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, అంగన్వాడీలు స్కూల్, కిచెన్ షెడ్లు, అదనపు భవనాలు, సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్, గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొడిగే పరశురాములు. ఎండి కుత్బుద్దీన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, ఉపాధ్యక్షులు పచ్చిమట్ల జగన్, అందే సురేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ జిల్లేల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మహిళ నాయకురాలు పచ్చిమట్ల లక్ష్మి, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు దొబ్బల బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనుకయ్య, పీచు మల్లారెడ్డి, ఎలగందుల లక్ష్మణ్,నరాల రాజయ్య, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వడియాల సుధాకర్ రెడ్డి, తేలు వెంకన్న, తాజా మాజీ ప్రతినిధులు శ్రీమూర్తి రమేష్, సాంబారి బాబు, చీల లక్ష్మారెడ్డి, ఏలేటి రవీందర్ రెడ్డి, ముస్కుల ప్రభాకర్ రెడ్డి, గజ్జెల రాములు, బాలకృష్ణ చారి, కవ్వంపల్లి సంజీవ్, కతా తిరుపతి, బొమ్మగాని వేంకటేశ్వర్లు గౌడ్, బద్దం నారాయణారెడ్డి, వరుగాల ఐలయ్య, దొబ్బల బాబు, మాతంగి రమేష్, ఇరుకుల ఆనంద్, మల్లెల స్వామి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు పచ్చిమట్ల అజయ్ గౌడ్, నాయకులు పైడిపల్లి శ్రీనివాస్, గుడిసె ఓదెలు, జిల్లాల రాజిరెడ్డి, పర్శారాములు మల్లయ్య, ముదుగంటి మల్లారెడ్డి, బోయిని గణేష్, ఎం.డి. రసూల్, శ్రీరాముల చారి, నాగరాజు, రాములు, కొండ కనుకాయ్య, వెల్దంది వేణుగోపాల్, దిబ్బల తిరుపతి, పైసా లచ్చయ్య, గుడిసె మల్లికార్జున్, ఆంజనేయులు, ముల శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, పైసా సంజీవ్, అటుకుల సంపత్ రెడ్డి, మునేటి జైపాల్ రెడ్డి, మర్రి శ్రీను, బొద్యల సతీశ్, పందిపెల్లి శ్రీను, మరెళ్ళ స్వామి, జంగం శేఖర్, యండి.రజాక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్‌కు కృతజ్ఞతలు

**బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రి వర్కర్స్ యూనియన్ పాలాభిషేకం**

**కార్మికులకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్న నమ్మకం కలిగింది**

కాజీపేట, వాయిస్ టుడే: భవన నిర్మాణ కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం పట్ల కాజీపేట బిల్డింగ్ పెయింటింగ్ మేస్త్రి వర్కర్స్ యూనియన్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం వలన కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల సమస్యల పట్ల చూపిన స్పందనకు యూనియన్ తరఫున శనివారం కాజీపేట చౌరస్తాలో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కూలీల సమస్యలు పరిష్కార దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలోని అట్టడుగు వర్గాలకు ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ మాట్లాడుతూ ఇకపై భవన నిర్మాణ కార్మికులు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్న నమ్మకం కలిగింది అన్నారు. ప్రధాన కార్యదర్శి కనకం శివకుమార్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు బస్కె రాజు, ఇనుగాల సతీష్, బొల్లె శ్రీనివాస్, కోశాధికారి షేక్ జలీల్ అహ్మద్, కీర్తి సురేష్, ఉపాధ్యక్షులు దార్ల రాజకుమార్, సంద్ర లాజర్, ఆవారా లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శులు ఇల్లందుల ఐలేష్, సిరిసపల్లి శ్రీనివాసరావు, సిద్ధాంతి విల్సన్, ఆర్గనైజర్లు మంద రాజ్ కుమార్, తిరుపతయ్య, కనకం అనిల్ తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడల్లో జిల్లాకు అంతర్జాతీయ కీర్తిని తీసుకురావాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**కలెక్టరేట్ లో క్రీడాకారులను అభినందించిన కలెక్టర్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ జిల్లాకు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో కీర్తిని తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకాంక్షించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఆగస్టు 30, 31వ తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జూనియర్ స్టేట్ మీట్ లో అథ్లెటిక్స్ లో అండర్- 16 బాలికల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన బాలికలు, ఈనెల 23 నుండి 25 వరకు గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పదిమంది క్రీడాకారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రశంసించి మాట్లాడుతూ గుంటూరులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లోనూ పతకాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కే.సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, కోశాధికారి నాగ కిషన్, కోచ్ లు శ్రీమన్నారాయణ, రమేష్, నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విదేశీ పత్తి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకాల రద్దును ఉపసంహరించుకోవాలి

**డా. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**



జమ్మికుంట సెప్టెంబర్ 6 (వాయిస్ టుడే): సామ్రాజ్యవాద అమెరికా దేశ ఒత్తిళ్లకు తలోగ్గి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విదేశీ పత్తి దిగుమతులపై 11% సుంకాన్ని రద్దు చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ పత్తి రైతులను నట్టేట ముంచేందుకు పూనుకున్నదన్నారు. శనివారం రోజున తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ, సుంకాల రద్దు జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిసెంబర్. 31.2025 వరకు విదేశీ పత్తి దిగుబడులపై 11% ఉన్న సుంకాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. రైతులపై మొసలి కన్నీరు కార్చే నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక చర్యలకు పూనుకుంటున్నారని టెక్స్టైల్స్ యజమానుల కోరిక మేరకు విదేశీ పత్తి పై సుంకాని రద్దు చేసాం అనడం అవివేకం అన్నారు. మన దేశం నుండి ఎగుమతి చేసే అన్ని రకాల వస్తువులపై అమెరికా దేశం 25% నుండి 50% టాక్స్ పెంచితే మన కేంద్ర ప్రభుత్వం ఉన్న 11% టాక్స్ రద్దు చేయడంతో మన దేశ పత్తి రైతులు అనేక ఇబ్బందులు పడతారన్నారు. విదేశాల నుండి పత్తి దిగుబడి పెద్ద ఎత్తున మన దేశంలోకి వస్తుందని దేశ రైతాంగానికి మరణశాసనంగా తయారవుతుందన్నారు. ఇప్పటికే ప్రతి సంవత్సరం పదివేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అందులో సగం మంది పత్తి రైతులే ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఈ సుంకాల రద్దుతో ఆత్మహత్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసినట్లు అన్ని రకాల పంటలకు %జ%2 ప్లస్ 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. కొనుగోలు హామీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర రైతు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేయాలన్నారు. విద్యుత్ సంస్కరణల చట్టం 2020ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిషేధించాలన్నారు. పత్తి పంటకు గిట్టుబాటు ధర 10 వేల75 రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పత్తి పంటను మొత్తం సీసీఐ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను పార్టీలకతీతంగా రైతులు ఎండగట్టాలని, రైతులంతా ఐక్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం అశోక్, కోశాధికారి బాసర సంపత్ రావు, మండల అధ్యక్షులు కాయిత లింగారెడ్డి, నాయకులు క్రాంతి కుమార్, పుల్ల కర్ణాకర్, ఎన్ కుమార్ వి. రమేష్, సిరికొండ పోచయ్య, ఎండి ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.